




ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక



ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.


సంపుటి:14 సంచిక:3 మంగళవారం 3-3-2026 పేజీలు : 8 వెల: 3/-



LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only


## సమర్ధ పాలనకు అన్ని శాఖల్లోనూ

# ఏఐ వినియోగం





- డ్రోన్, సీసీ టీవీ, శాటిలైట్ డేటా సమీకృతం చేసే మెకానిజం
- వేసవి దృష్ట్యా ఆర్టీసీ బస్టేషన్లలో తాగునీటిపై శ్రద్ధ పెట్టండి
- ఆర్టీజీఎస్, పబ్లిక్ పర్సెప్షన్‌పై సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి, మార్చి 2 లక్ష్యం న్యూస్:**

అన్ని ప్రభుత్వ శాఖల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియోగించుకోవడం ద్వారా పాలనలో సమర్థత మరింత పెంచుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఆర్టీజీఎస్, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్‌పై క్యాంపు కార్యాలయంలో అధికారులతో



సోమవారం సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... వివిధ అంశాలపై చర్చించారు. డ్రోన్, సీసీ టీవీ కెమెరాలు, శాటిలైట్ సమాచారాన్ని సమీకృతం చేసి... వినియోగించుకునేలా ఒక మెకానిజం తీసుకురావాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు, పనితీరు మెరుగు పరుచుకునేందుకు అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ప్రమాదాలు, సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు జాగ్రత చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా రక్షణ చర్యలపై తమిళనాడులోని శివకాశీకి వెళ్లి అధ్యయనం చేయాలని సీఎం స్పష్టం చేశారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ బస్ స్టేషన్లలో తాగునీటికి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. బస్ స్టేషన్‌కు వచ్చిన దగ్గర నుంచి గమ్యస్థానం చేరే వరకు ప్రయాణం సౌకర్యవంతంగా జరిగేలా పరిస్థితులు ఉండాలన్నారు. అటు పెన్షన్ల పంపిణీలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా అట్టడుగు స్థానంలో ఉన్న స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అలాగే, ప్రభుత్వం దగ్గరున్న సమాచారం కాకుండా, అదనపు సమాచారం కోసం మాత్రమే ఇకపై సర్వేలు జరపాలి తప్ప, పదేపదే ఒకేరకమైన సమాచారం కోసం ప్రజలను, ప్రభుత్వ సిబ్బందిని ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. మరోవైపు రాష్ట్రంలో వాట్సప్ మనమిత్ర సేవలను మరింత విస్తృతం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాట్సప్ సేవల సంఖ్యను 953కి పెంచినట్టు తెలిపారు. అయితే వీటన్నింటినీ సులభంగా వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సీఎం చెప్పారు.

## గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న తెలుగు వారిని క్షేమంగా తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం

### : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

- ఏపీ ఎన్నార్టీ కో ఆర్డినేటర్ల ద్వారా తాత్కాలిక వసతి ఏర్పాట్లు చేశామన్న మంత్రి
- హెల్ప్ లైన్ నంబర్లను వినియోగించుకోవాలని కోరిన మంత్రి

**అమరావతి, 02 లక్ష్యం న్యూస్:**

ఇజ్రాయిల్ - ఇరాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం కారణంగా, గల్ఫ్ దేశాలలో నెలకొన్న, పరిస్థితుల నేపథ్యంలో ఆయా దేశాల్లో చిక్కుకున్న తెలుగు వారిని క్షేమంగా రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని, రాష్ట్ర ఎన్.ఆర్.ఐ సాధికారిత వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆయా దేశాల్లో ప్రస్తుతం నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా కొన్ని విమానాశ్రయాలలో ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, సంబంధిత శాఖ మంత్రిగా తాను ఎప్పటికప్పుడు పరిస్థితి పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ(ఏపీఎన్నార్టీ) ఇబ్బందుల్లో ఉన్న ప్రవాసాంధ్రులకు అవసరమైన సహాయం చేసేందుకు గాను, గల్ఫ్ దేశాలలో ఉన్న ఏపీ ఎన్నార్టీ కోఆర్డినేటర్లను అప్రమత్తం చేసి, స్థానికంగా ఉన్న తెలుగు కుటుంబాల సహకారంతో తాత్కాలిక వసతి, భద్రత మరియు అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని



మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఏపీ ఎన్నార్టీ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని మానిటర్ చేస్తూ, కోఆర్డినేటర్లతో సంప్రదింపులు జరుపుతున్నారని మంత్రి తెలిపారు. స్థానికంగా ఉన్న ఇండియన్ ఎంబసీ సేవలను, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నంబర్లను వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. గల్ఫ్ దేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు తమ వివరాలను క్రింది ఏపీ ఎన్నార్టీఎస్ 24/7 హెల్ప్ లైన్ 0863-2340678, వాట్సాప్: +91 85000 27678 నెంబర్లకు తెలియజేయవచ్చని, ఈమెయిల: helpline@apnrts.com లకు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారు వెంటనే సంప్రదించి సహాయం పొందవలసిందిగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## సియం ఎక్స్అఫిషియో స్పెషల్ సిఎస్ గా బాధ్యతలు

# స్వీకరించిన విజయానంద్



**అమరావతి,2 మార్చి:లక్ష్యం న్యూస్:**

సియం ఎక్స్అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కె.విజయానంద్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఫిబ్రవరి 28న సిఎస్ గా ఆయన పదవీ విరమణ చేయగా ప్రభుత్వం విజయానంద్ ను ముఖ్యమంత్రి ఎక్స్అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించడంతో సోమవారం రాష్ట్ర సచివాలయం మొదటి భవనంలో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు.విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం మరియు టిటిడి వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంతరం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈసందర్భంగా పలువురు ఉన్నతా ధికారులు, సచివాలయ వివిధ విభాగాల అధికారులు,ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తదితరులు విజయానంద్ కు పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముంబైలో ఘనంగా ఇండియన్ సూపర్ గేమింగ్ లీగ్ (ISGL) కార్యక్రమం







- ISGL కర్టెన్ రైజర్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మండిపల్లి
- పాల్గొన్న బాలీవుడ్ సినీ నటులు అభిషేక్ బచ్చన్, రణబీర్ కపూర్
- ఫైనల్స్ వైజాగ్ లో నిర్వహించనున్నట్లు నిర్వాహకుల వెల్లడి బాలీవుడ్ నటులను ఆహ్వానించిన మంత్రి మండిపల్లి

**ముంబై లక్ష్యం న్యూస్:**

ముంబైలోని గ్రాండ్ హయత్‌లో నిర్వహించిన ఇండియన్ సూపర్ గేమింగ్ లీగ్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ స్పోర్ట్స్ రంగంలో భారతదేశానికి ఉన్న అపార అవకాశాలను ఆయన వివరించారు. యువత ప్రతిభను వెలికితీసేందుకు, క్రీడా రంగాన్ని డిజిటల్ దిశగా విస్తరించేందుకు ఇటువంటి లీగ్‌లు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బాలీవుడ్ నటులు అభిషేక్ బచ్చన్ రణబీర్ కపూర్ హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. లీగ్ ఫైనల్స్ ను విశాఖపట్నంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. బాలీవుడ్ నటులను మంత్రి మండిపల్లి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలో ఈ-స్పోర్ట్స్ అభివృద్ధికి ఇది మరింత ఊతమిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రవాస ఆంధ్రులను తక్షణం

# సురక్షితంగా తీసుకురావాలి

**తాడేపల్లి:లక్ష్యం న్యూస్:**

మధ్య పాశ్చ్య దేశాల్లో నెలకొన్న యుద్ద వాతావరణం నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న ప్రవాస ఆంధ్రులను సురక్షితంగా తీసుకురావాలని మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వేలాది మంది గల్ఫ్ దేశాల్లో పని చేస్తున్నారని, ఇప్పుడు ఉద్రిక్త పరిస్థితుల్లో అక్కడ అనిశ్చితి నెలకొనడంతో పాటు, భద్రత కొరవడిందన్నారు. మరోవైపు పలు విమానాశ్రయాల్లో ఆంక్షలు, విమాన సర్వీసుల రద్దు వల్ల చాలా మంది ఎక్కడకిక్కడ చిక్కుకుపోయి, అనేక ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు. అందువల్ల రాష్ట్రానికి చెందిన వారందరినీ సురక్షితంగా ఇక్కడికి తీసుకురావడంలో ప్రభుత్వం చొరవ చూపాలని, ఈ విషయంలో కేంద్రంతో సమన్వయం చేసుకుని, ప్రత్యేక ఏర్పాట్ల ద్వారా వారందరినీ తరలించాలని కోరారు. ఇంకా గల్ఫ్ దేశాల్లో ఉన్న భారత రాయబార కార్యాలయాలతో కూడా సమన్వయం చేసుకుని, ప్రవాస ఆంధ్రుల పరిరక్షణకు చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా అక్కడి వారి పరిస్థితిని ఎప్పుడికప్పుడు, వారి కుటుంబాలకు తెలియజేసే విధంగా ఇక్కడ ప్రత్యేక



కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేసి, హెల్ప్‌లైన్ నెంబర్లు కూడా అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రవాసాంధ్రుల భద్రత, వారి సురక్షిత ప్రయాణం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అన్న శ్రీ వైయస్ జగన్, ఈ సంక్షోభ సమయంలో రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం పని చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రాజధాని ప్రాంతంలో

# మంత్రి నారాయణ పర్యటన



**అమరావతిలక్ష్యం న్యూస్:**

నేలపాడులో నిర్మాణంలో ఉన్న గెజిటెడ్ అధికారులు టైప్ -1,టైప్ -2,గ్రూప్ - డి ఉద్యోగుల క్వార్టర్లను మంత్రి నారాయణ సోమవారం పరిశీలించారు.మంత్రి మాట్లాడుతూ వైసీపీ నా మీద కూడా కేసులు పెట్టింది. ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ లో 2001 లో కొన్న 60 సెంట్ల నా సొంత స్థలం కూడా పోయింది. విజయవాడ సమీపంలో ఈడుపుగల్లు లో ఉన్న నా స్థలం గుండా ఇన్నర్ రింగ్ రోడ్డు వెళ్తుంది. మా వాళ్ళు బిల్డింగ్ నిర్మాణం కోసం వెళ్తే సీఆర్డీయే వాళ్ళు మీ స్థలం లేదని చెప్పారు. ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమాలు జరిగాయని ప్రచారం చేశారు. ప్రస్తుతం కోర్టులో కేసు ఉంది కాబట్టి...ఎలాంటి కామెంట్స్ చేయనని అన్నారు.అమరావతిలో భవనాల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. మొత్తం 4026 ఇళ్లకు అంతర్గత పనులు జరుగుతున్నాయి. గత ప్రభుత్వంలో పనులు నిలిచిపోవడంతో అనేక ఇబ్బందులు వచ్చాయి. వర్షాల వల్ల గత నవంబర్ వరకు పనులు జరుగలేదు . అమరావతిలో ప్రైవేట్ సంస్థలు నిర్మాణ పనులు కూడా చాలా వరకూ జరుగుతున్నాయి. టార్గెట్ ప్రకారం పనులు చేయకపోవడంపై షాపూర్జీ - పల్లోంజి మేనేజ్మెంట్ తో మాట్లాడుతున్నానని వెల్లడించారు.




# సంపాదకీయం

## మరణించి ఖమేనీ

ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన సంయుక్త వైమానిక దాడుల్లో మరణించినట్లు ఇరాన్ ప్రభుత్వ అధికారిక మీడియా ధృవీకరించింది. టెహ్రాన్‌లోని ఆయన నివాసం లక్ష్యంగా జరిగిన ఈ దాడిలో ఖమేనీతో పాటు ఆయన కుటుంబ సభ్యులు, కీలకమైన సైనిక నాయకులు కూడా ప్రాణాలు కోల్పోయారు. ఈ వార్త ధృవీకరణ కావడంతో ఇరాన్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా 40 రోజుల సంతాప దినాలను ప్రకటించింది. దశాబ్దాల కాలం పాటు ఇరాన్ రాజకీయ, సైనిక వ్యవస్థను శాసించిన ఒక శకం దీనితో ముగిసింది. ఖమేనీ మరణంతో అమెరికా, ఇజ్రాయెల్ పంతం నెగ్గినట్లయింది. అయితే యుద్ధం ముగిసిపోతుందా అంటే చెప్పడం కష్టం. ఖమేనీ చనిపోయినా ఇరాన్ లొంగిపోయే అవకాశాలు కనిపించడం లేదు. ఇరాన్ రాజ్యాంగం ప్రకారం, నాయకత్వ బాధ్యతలను తాత్కాలికంగా ముగ్గురు సభ్యుల కౌన్సిల్ స్వీకరించింది. కానీ క్షేత్రస్థాయిలో పట్టున్న ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ప్రతీకారేచ్ఛతో ఉంది. ఇప్పటికే అమెరికా స్థావరాలపై , ప్రాంతీయ మిత్రదేశాల లక్ష్యాలపై ఇరాన్ క్షిపణి దాడులను ముమ్మరం చేసింది. నాయకత్వ శూన్యతను పూడ్చుకునే క్రమంలో ఇరాన్ మరింత దూకుడుగా వ్యవహరించే అవకాశం ఉందని అంతర్జాతీయ మీడియా విశ్లేషిస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ఆపరేషన్‌ను ధ్యప్రాచ్యంలో శాంతి స్థాపనకు లభించిన గొప్ప అవకాశంగా అభివర్ణించారు. ఇరాన్ పాలనలో మార్పు రావాలని అమెరికా ఆశిస్తున్నారు. అంటే లొంగిపోవాలని ఆయన కోరుకుంటున్నారు. కానీ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తమ ఆపరేషన్ ఇంకా ముగియలేదని, ఇరాన్ అణు , క్షిపణి వ్యవస్థలే తదుపరి లక్ష్యాలని స్పష్టం చేశారు. ఈ పరిణామం వల్ల మధ్యప్రాచ్యం ఒక్కసారిగా అనిశ్చితిలోకి వెళ్లిపోయింది. దుబాయ్, బహ్రెయిన్ వంటి వాణిజ్య కేంద్రాలపై దాడులు పెరిగే ప్రమాదం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఇరాన్ తన తదుపరి వారసుడిని ఎన్నుకునే ప్రక్రియలో ఉంది. ఖమేనీ కుమారుడు వారసుడు అయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే అమెరికా ప్రోద్బలంతో అధికార మార్పిడి సజావుగా సాగదని.. అంతర్గత తిరుగుబాట్లకు దారితీసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ఇరాన్ లోపల అంతర్యుద్ధం వంటి పరిస్థితులు తలెత్తితే, అది ప్రపంచ చమురు సరఫరాను , ఆర్థిక వ్యవస్థను కోలుకోలేని విధంగా దెబ్బతీస్తుంది. యుద్ధం ఆగిపోవడానికి బదులు, ఇది ఒక సుదీర్ఘమైన ప్రాంతీయ సంఘర్షణకు ఆరంభంగా మారుతుందేమోనన్న భయం గల్ఫ్ దేశాల్లో నెలకొంది. అందుకే ఖమేనీ అంతంతో అన్నీ అయిపోలేదు.. అసలు సమస్యలు ముందున్నాయని ప్రపంచదేశాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై క్షిపణులతో విజృంభించాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని హతమర్చాయి. ఖమేనీ కూతురు, అల్లుడి కూడా ఈ దాడుల్లో మరణించినట్లు ఇరానీ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఖమేనీ మరణంతో పాటు 40 రోజుల పాటు సంతాప దినాలు ప్రకటిస్తున్నట్లు ఇరాన్ ప్రభుత్వం ప్రకటించింది. శనివారం మధ్యాహ్నం నుంచి మొదలైన యుద్ధం నిర్విరామంగా కొనసాగుతోంది. ఖమేనీని హతమార్చుతామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత కొంతకాలంగా ప్రకటిస్తూ వస్తోన్నారు. చివరికి ఇజ్రాయెల్‌తో కలిసి తన శపథాన్ని ట్రంప్ నెరవేర్చుకున్నారు. అయితే ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలతో ప్రపంచ మార్కెట్లు కుదేలవుతున్నాయి. బంగారం, వెండి ధరలు మండిపోతున్నాయి. ఖమేనీ మరణంతో యద్ధం మరింత ముదిరే అవకాశముంది. గల్ఫ్ దేశాలైన దుబాయ్, ఖాతార్, అబుదాబిపై ఇరాన్ ప్రతీకార దాడులకు పాల్పడుతోంది. గల్ఫ్ దేశాలపై కూడా యుద్ధ ప్రభావం పడటంతో ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో బంగారం ధరలు సోమవారం రికార్డ్ దిశగా దూసుకెళ్లే అవకాశముందని మార్కెట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఫిబ్రవరి 28న యుద్ధం ప్రారంభమైన కొద్ది సేపటికే ముందుగా క్రిప్టో కరెన్సీలపై దీని ప్రభావం పడింది. బిట్ కాయిన్ 5 శాతం పడిపోయి 64 వేల డాలర్ల మార్క్ కంటే దిగువకు పడిపోయింది. యుద్ధ ప్రభావంతో సోమవారం నుంచి మార్కెట్లు అస్థిరంగా ఉండవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. ఇక పసిడి ధరలు సరికొత్త రికార్డులు సృష్టించచొచ్చని చెబుతున్నారు. ఇక ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం, అమెరికా కూడా యుద్ధంతో పాల్గొనడంతో ముడి చమురు ధరలు పెరిగే అవకాశం కనిపిస్తోంది. యుద్ధ ప్రభావం వల్ల ఇరాన్‌లో చమురు సరఫరాకు అంతరాయం కలుగుతుంది. ఈ క్రమంలో ముడి చమురు ధర బ్యారెల్‌కు 80 డాలర్లు దాటి వెళ్లవచ్చని అంటున్నారు. ఇజ్రాయెల్- అమెరికా దాడులతో ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హోర్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్త వాతావరణ నెలకొంది. భారత్ తన క్రూడ్ ఆయిల్ దిగుమతుల్లో సగానికిపైగా పైగా ఈ జలసంధి నుంచే తీసుకువస్తోంది. దీంతో ఈ అంశం తీవ్ర ఆందోళనలు కలిగిస్తోంది. ఇక్కడ రవాణాకు ఏ మాత్రం ఆంటంకం ఏర్పడినా ఇంధన, సరకు రవాణా వ్యయాలు భారీగా పెరుగుతాయి. భారత ఆర్థిక వ్యవస్థపై ఇది పెను భారాన్ని మోపనుంది. ముడి చమురు ధరలు పెరిగితే భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. దీంతో దేశవ్యాప్తంగా సరకు రవాణా ఖర్చులు పెరిగేందుకు అవకాశం ఉంది. ఎర్ర సముద్రంలో భద్రత లేకపోతే నౌకలు ఆఫ్రిగా మీదుగా ప్రయాణించాల్సి వస్తుంది. దీంతో సరకు రవాణా సమయం 15-20 రోజులు అవుతుంది. దీంతో ఖర్చు 50 శాతం వరకు పెరుగుతంది. ఇవన్నీ అంతిమంగా వినియోగదారుడిపైనే పడతాయి. ఇదే కాకుండా ఇరాన్, ఇజ్రాయెల్, కువైట్ తదితర దేశాల గగనతలాలు పాక్షికంగా మూసివేశారు. దీంతో ఎయిర్ ఇండియా, ఇండిగో విమాన కంపెనీలు అమెరికా, ఐరోపా రూట్లను మళ్లించాయి. దీంతో ఇంధ ఖర్చుల ప్రభావం కనిపిస్తుంది. దీంతో విమాన టికెట్ల ధరలు భారీగా పెరగవచ్చు. ప్రస్తుతం బ్యారెల్‌కు బ్రెంట్ క్రూడ్ 70 డాలర్ల కంటే ఎక్కువగా ఉంది. ఈ వారంలో ధరలు మరింత పెరిగితే పెట్రోల్, డీజిల్ ధరలపై ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. భారతదేశం ముడి చమురును 80 శాతం వరకు విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది.

### సీఎం, డిప్యూటీ సీఎం పై

## డీఎస్పీ పిర్యాదు!

**అమరావతి లక్ష్యం న్యూస్:**

సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, పలు వార్త సంస్థలపై డీఎస్పీ నాగ వరప్రసాద్ తుళ్లూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. తిరుమల లడ్డు లో జంతు అవశేషాలు కలిపారని పదే పదే ఆరోపణలు చేయడం పై మనస్తాపంతో ఫిర్యాదు చేసినట్టు అయన తెలిపారు. కొన్ని టివి చానెళ్ల యజమానులు పైనా ఫిర్యాదు చేసారు. శ్రీకాకుళం జిల్లా కు చెందిన దేవరకొండ నాగ వర ప్రసాద్ కు అనంతపురం పోలీస్ ట్రైనింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ గా పోస్టింగ్ ఇచ్చారు. ప్రస్తుతం అయనమెడికల్ లీవ్ లో ఉన్నారు.

## విద్యార్థులకు నూరు శాతం హాజరు ఉండాలి - కలెక్టర్

**బాపట్ల బ్యూరో మార్చి 2 లక్ష్యం న్యూస్:**

విద్యా సంస్థలైన పాఠశాలలు, కళాశాలలో విద్యార్థుల హాజరు నూరు శాతం ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ స్పష్టం చేశారు. పాఠశాలలో కళాశాలల నిర్వహణపై విద్యాశాఖ అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన అందించాలని కలెక్టర్ చెప్పారు. పదో తరగతి, మిగిలిన తరగతుల విద్యార్థుల పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెరగాలన్నారు. విద్యార్థుల ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. వేటపాలెం మండలంలో విద్యార్థుల హాజరు 87 శాతం ఉండడంపై ఆరా తీశారు. గైర్హాజరు ఉంటే డ్రాప్ అవుట్స్ పెరిగే అవకాశం ఉన్నందున, పిల్లలందరూ పాఠశాలలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ఉపాధ్యాయుల హాజరు నూరు శాతం ఉండాలని, చెరుకుపల్లి మండలంలో ఉపాధ్యాయుల హాజరు 84 శాతం ఉండడం ఏమిటని ప్రశ్నించారు. మధ్యాహ్నం భోజన పథకం అమలులో చుండూరు మండలం 93 శాతమే ఉండడం ఏమిటని నిలదీశారు. విద్యార్థులకు ఐరన్ మాత్రలు



పంపిణీలో ఇంకొల్లు మండలం చాలా తక్కువగా ఉండడంపై ప్రశ్నించారు. మండలాలలోని ప్రభుత్వ పాఠశాలలను సచివాలయాల ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లు విధిగా పరిశీలన చేయాలన్నారు. చిన్నగంజాం మండలంలో పరిశీలనలు 70 శాతమే ఉంటే అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఎంపీడీవోలు పర్యవేక్షణ చేయాలన్నారు. సచివాలయాల సిబ్బంది డిప్యూటేషన్లు రద్దు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే 50 మంది డిప్యూటేషన్లు రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చామన్నారు. వాటిని తక్షణమే అమలు చేయాలని ఆదేశించారు. మరి కొంతమంది ఉన్నట్లు ఫిర్యాదుల నేపథ్యంలో ఎంపీడీవోలు స్పష్టమైన నివేదిక పంపాలన్నారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రక్రియ కొల్లూరులో 87.50 శాతం అండగా చీరాల, మార్టూరు, పిట్టలవానిపాలెం, పర్చూరు, ఇంకొల్లు మండలాలలోనూ ఇదే పరిస్థితి కొనసాగడం ఏమిటని ప్రశ్నించారు. అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఇకేవైసి పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. 500 మంది సర్వేలు ప్రారంభించకపోవడంపై నిలదీశారు. సచివాలయాల సిబ్బంది సక్రమంగా పనిచేసేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో డీఈవో శ్రీనివాస్ సింగ్, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డ్ సచివాలయాల జిల్లా ఇన్చార్జి విజయలక్ష్మి, సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ పి.యశ్వంత్, ఎంపీడీవోలు, ఎంఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలు పునరావృతం కారాదు - కలెక్టర్






**బాపట్ల బ్యూరో మార్చి 2 లక్ష్యం న్యూస్:**

పీజీఆర్ఎస్ అర్జీలు పునరావృతం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పేర్కొన్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు మా సమస్యలు పరిష్కరించాలంటూ వినతిపత్రాలను కలెక్టర్ కు అందజేశారు. 135 అర్జీలు నమోదయ్యాయి. తన పరిధిలో ఉన్న వాటిని అప్పటికప్పుడే ఆయన పరిష్కరించగా, కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ప్రజలు ఇచ్చిన అర్జీలను అదే రోజు 24 గంటల్లోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.



అవసరమైతే అదే రోజు అధికారులు క్షేత్ర పరిశీలన చేయాలని సూచించారు. అష్ట కష్టాలు పడి తమ సమస్యలు చెప్పుకోవడానికి కలెక్టరేట్ కు వచ్చే ప్రజలకు తక్షణమే ఊరట లభించాలంటే వేగంగా పరిష్కారం చూపాలన్నారు. ఇలా చేస్తే బాధితులు మోసపోయేందుకు అవకాశం ఉండదన్నారు. ఈ విషయాన్ని గుర్తించి అధికారులు చురుగ్గా పనిచేయాలన్నారు. రిజిస్ట్రేషన్ శాఖలో 127 అర్జీలు పునరావృతం కావడంపై ఏమిటని ప్రశ్నించారు. అలాగే మరికొన్ని శాఖలోనూ ఇదే పరిస్థితి ఏర్పడిందని, గడువులోగా నాణ్యతతో పరిష్కరిస్తే సమస్యలన్ని తీరిపోతాయన్నారు. ఐ జి ఓ టి ఆన్ లైన్ శిక్షణలు ప్రతి ఉద్యోగి పూర్తి చేయాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్మశాన భూములు లేకుండా ఉన్న ప్రాంతాల వివరాలు నివేదించాలని కలెక్టర్ చెప్పారు. స్మశానాలు లేని ప్రాంతాలలో తక్షణమే భూములు కేటాయించాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన దరఖాస్తులు తక్షణమే పరిష్కరించాలన్నారు. నూతన ఓటర్ల నమోదు, తొలగింపులపై వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ: స్వర్ణాంధ్ర ఎట్ ది రేట్ ఆఫ్ 2047 సంపన్న, ఆరోగ్యవంత, సంతోషకరమైన రాష్టం క్యాలెండర్ల ను ఇంకావికసిత్ ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల (ఐ అండ్ పి ఆర్) శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన స్వర్ణాంధ్ర ఎట్ ద రేట్ ఆఫ్ 2047 క్యాలెండర్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆవిష్కరించారు.


సోమవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో బాగంగా స్వర్ణాంధ్ర ఎట్ ది రేట్ ఆఫ్ 2047 క్యాలెండర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్రప్రదేశ్ బంగారు భవిష్యత్తు కోసం పేదరిక నిర్మూలన, ఉపాధి ఉద్యోగ కల్పన, నైపుణ్యం మానవ వనరుల అభివృద్ధి, వ్యవసాయంలో సాంకేతికత, ప్రపంచ స్థాయి రవాణా, స్వచ్ఛ ఆంధ్ర, అని దశల్లో సమగ్ర సాంకేతికత మొదలైన 10 సూత్రాలతో విజన్ డాక్యుమెంట్ ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని కలెక్టర్ తెలిపారు. ఈ పది సూత్రాల ప్రాధాన్యతను వివరిస్తూ స్వర్ణాంధ్ర ఎట్ ది రేట్ ఆఫ్ 2047 అంశంతో రూపొందించిన 2026 సంవత్సరం క్యాలెండర్లను జిల్లా, మండల స్థాయి కార్యాలయాలు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులకు పంపిణీ చేయాలని సమాచార శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ భావన, డిఆర్ఓ. జి.గంగధర్ గౌడు, ఐ అండ్ పి ఆర్, ఏ డి.పి.వెంకట్రమణ,డి యం అండ్ హెచ్ ఓ.డాక్టర్ ఎస్. విజయమ్మ, డిప్యూటీ కలెక్టర్ లవన్న తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మర్రి సుబ్బారెడ్డికి ఉచిత కృత్రిమ కాలు అమరిక









**మచిలీపట్నం మార్చి 2 లక్ష్యం న్యూస్**

స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్త రెడ్డిపాలెం గ్రామానికి చెందిన శ్రీ మర్రి సుబ్బారెడ్డి (54) ఉచితంగా కృత్రిమ కాలు అమర్చబడింది. గతంలో అనారోగ్య కారణాల వల్ల మోకాలు పై వరకు ఆయన కాలు తొలగించాల్సి వచ్చింది. ఆ సమయంలో స్ఫూర్తి ఫౌండేషన్‌ను సంప్రదించగా, సంస్థ వారు వెంటనే స్పందించి రక్తపు ప్యాకెట్ అందించడంతో పాటు, కుటుంబ పోషణ భారంగా మారిన నేపథ్యంలో నెలకు సరిపడా పచారి సరుకులు అందిస్తూ సహాయహస్తం చాచారు. ఒక కాలితో నడవడం చాలా ఇబ్బందిగా ఉండటంతో, సుబ్బారెడ్డి గారి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని స్ఫూర్తి ఫౌండేషన్ వారు మరింత సహాయం చేయాలని నిర్ణయించారు. గుంటూరులో ఏకం ఫౌండేషన్ వారు 25-01-2026 తేదీన నిర్వహించిన మెగా క్యాంప్ గురించి తెలుసుకుని వారిని సంప్రదించారు. దీంతో సుబ్బారెడ్డి గుంటూరు తీసుకెళ్లి కృత్రిమ కాలుకు కొలతలు తీసుకున్నారు. అనంతరం నెల రోజుల తరువాత మళ్లీ గుంటూరు తీసుకెళ్లి ఉచితంగా కృత్రిమ కాలును అమర్చించారు. కృత్రిమ కాలు అమర్చిన అనంతరం సుబ్బారెడ్డి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఆయన మరియు కుటుంబ సభ్యులు స్ఫూర్తి ఫౌండేషన్ మరియు ఏకం ఫౌండేషన్ వారికి జీవితాంతం రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు

## అరుణకుమారి బోధిస్తున్న తీరు ప్రశంసనీయం

**అమరావతి లక్ష్యం న్యూస్**

శ్రీకాకుళం జిల్లా, జి. సిగడాం మండలం, పున్నాం పంచాయతీ బూటుపేట ప్రాథమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయినిగా విధులు నిర్వర్తిస్తున్న కూర్మాన అరుణకుమారి టీచర్ సృజనాత్మకంగా బొమ్మలు, షార్ట్ ఫిల్మ్స్, వర్కింగ్ మోడల్స్తో పాఠాలను పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా బోధిస్తున్న తీరు ప్రశంసనీయమని మంత్రి లోకేష్ కొనియాడారు. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రామ్, రాష్ట్ర?జాతీయ స్థాయి విద్యా శిక్షణల్లో కేఆర్పీగా, మాడ్యూల్ రచయితగా, ఈ?కంటెంట్ సృష్టికర్తగా అరుణ కుమారి టీచర్ ఎనలేని కృషి చేస్తున్నారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ లక్ష్యానికి మీరంతా స్ఫూర్తి ప్రదాతలని అన్నారు.




శ్రీ రాహుల్ గాంధీ గారు మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీ మతి Y s, షర్మిల రెడ్డి గారితో కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ అందే శ్రీ రామమూర్తి గారు. వారికి శుభాకాంక్షలు తెలియజేసిన కొడమంచిలి చంద్రశేఖర్ కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మచిలీపట్నం

# భారతదేశ జనాభా గణన- 2027



కృష్ణా :మచిలీపట్నం, (02-03-26 సోమవారం ) కృష్ణా యూనివర్సిటీలోని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన భారతదేశ జనాభా గణన- 2027 ను ప్రారంభించి అనంతరం జరిగిన సమావేశంలో పాల్గొన్న రెవిన్యూ అధికారులు, మరియు జనన గణన అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డీ.కే బాలాజీ

## చిన్నగుడుమోటు గ్రామంలో ముస్లిం మైనార్టీ నాయకులు అదాం , ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న:-యువ నాయకులు సింహాద్రి వికాస్ ...



**కోడూరు మార్చి 2 లక్ష్యం న్యూస్**

కోడూరు మండలం, చిన్నగుడుమోటు గ్రామంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు అదాం గారి, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని అనంతరం మసీదు నందు ముస్లిం సోదరులతో కలసి ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్న అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు గారి తనయులు యువ నాయకులు సింహాద్రి వికాస్ గారు...ఈ కార్యక్రమంలో కోడూరు జడ్పీటీసీ యాదవరెడ్డి సత్యనారాయణ, కోడూరు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిశే మాధవరావు, కోడూరు 1వ సెగ్మెంట్ ఎంపీటీసీ మరియు కోడూరు టౌన్ వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు బడే హేమగంగాధర్, లింగారెడ్డి పాలెం మాజీ పిఏసియస్ అధ్యక్షులు బడే సూర్యనారాయణ, వైఎస్ఆర్సీపీ మండల ఉపాధ్యక్షులు మాలె నరేష్, వైఎస్ఆర్సీపీ కోడూరు గ్రామం యువజన విభాగం అధ్యక్షులు బండే నాగరాజు, వైఎస్ఆర్సీపీ కోడూరు గ్రామం యువజన విభాగం సెక్రటరీ ఒవి షాబు వైఎస్ఆర్సీపీ నాయకులు అప్పికట్ల చలపతిరావు మరియు ముస్లిం మైనార్టీ మత పెద్దలు, ముస్లిం మైనార్టీ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు...

# అవనిగడ్డ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యాసం చిట్టిబాబు జన్మదిన వేడుకలు.

అవనిగడ్డ మార్చి 2 లక్ష్యం న్యూస్

చిట్టిబాబును సోమవారం ఉదయం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తమ కార్యాలయంలో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వంతెన సెంటరులోని కృష్ణారావు విగ్రహం వద్ద, డీఎస్పీ కార్యాలయం రోడ్డులో చెన్ను రవీంద్ర, బండ్రెడ్డి లంకేశ్వరావు, అవనిగడ్డ మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద, ఇంకా అవనిగడ్డ మండలంలోని పలు చోట్ల చిట్టిబాబు గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు కార్యకర్తలు, యాసం చిట్టిబాబు అభిమానులు ఆధ్వర్యంలో కేకులు కేట్ చేసి సంబరాలు చేసుకున్నారు. చిట్టిబాబుకు వారి అభిమానులు పూలమాలలు, గజమాలలు వేసి కోలాహలంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, సొసైటీ చైర్మన్స్ యలవర్తి చిన్న, యర్రంశెట్టి సుబ్బారావు, విక్కుర్తి రామకృష్ణ, లింగం బాబురావు, బడే సుబ్బారావు, మొగల్ మురాధ్ బెగ్, షేక్ ఖలిల్, బషీర్, దేగల రాఘవ, పీరాటి రాంబాబు, గుగ్గిలం శ్యామ్ కుమార్, నారేపాలెం శ్రీరామకృష్ణ, గరికిపాటి శ్రీనివాసరావు, యలవర్తి ఆది, మదివాడ రాము, తుంగల ఆంజనేయులు, సుధా, చెన్ను రవీంద్ర, బచ్చు రమణ, యలవర్తి రాజబాబు, పుణ్యకిరణ్, బండ్రెడ్డి లంకేశ్వరావు, సింహాద్రి పవన్, తుంగల నరేష్, చందన రమణ, సోబుల అజయ్, ఆది శివాజీ, విజయ్, మహేష్, అవనిగడ్డ శ్రీనివాసరావు, హరి, వెంకటేశ్వరావు, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారాన్ని కోరుతూ

## అంగన్వాడీలు విజయవాడ ధర్నా చౌక్ లో మహా ధర్నా

**- సమస్యలపై గొంతెత్తి నినాదించిన అంగన్వాడీలు**
**- సమస్య పరిష్కారం కాని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**

**విజయవాడ మార్చి 2 లక్ష్యం న్యూస్**

అంగన్వాడీలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విజయవాడలో పెద్ద ఎత్తున మహా ధర్నా నిర్వహించారు సోమవారం ఉదయం అన్ని ప్రాంతాల నుండి అంగన్వాడీలు విజయవాడకు చేరుకుని విజయవాడ ధర్నా చౌక్ లో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలు పాల్గొని సమస్యలపై గొంతెత్తి నినాదించారు అంగన్వాడీల నినాదాలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని గత కొన్ని రోజుల నుండి అంగన్వాడీలు అన్ని మండలాలతో పాటు జిల్లా ముఖ్య కేంద్రాలలో ఆందోళన కార్యక్రమాల్ని నిర్వహించిన విషయం అందరికీ తెలిసింది పెద్ద ఎత్తున అంగన్వాడీలు ఆందోళన నిర్వహిస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో భాగంగా విజయవాడ ధర్నా చౌక్ లో మహ ధర్నా నిర్వహించారు వేలాదిమంది అంగన్వాడీలు పెద్ద ఎత్తున తరలివచ్చి ధర్నాలో పాల్గొని వారి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ ప్రభుత్వం తమ సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని తక్షణమే చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలని కోరారు ప్రభుత్వం సమస్యలను పరిష్కరించని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయవలసి వస్తుందని హెచ్చరించారు



# విశ్వయోగి విశ్వంజీ ఆశీస్సులందుకున్న మండలి దంపతులు



**అవనిగడ్డ మార్చి 2 లక్ష్యం న్యూస్**

అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ దంపతులు విశ్వయోగి విశ్వంజీ ఆశీస్సులు అందుకున్నారు. సోమవారం గుంటూరు జిల్లా చినకొండ్రుపాడులో విశ్వనగర్లోని విశ్వగురు పీఠంలో ఆయనను మండలి బుద్ధప్రసాద్ - విజయలక్ష్మి దంపతులు దర్శించుకున్నారు. ఈ నెల 4-5 తేదీల్లో విశ్వంజీ పుట్టినరోజు సందర్భంగా వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. విశ్వంజీ తమ పుట్టినరోజు వేడుకలను విశ్వశాంతి సమైక్యతా దినోత్సవ వేడుకలుగా నిర్వహించ తలపెట్టగా, 4వ తేదీ సాయంత్రం విశ్వగురు పీఠంలో జరిగే సభకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సభాధ్యక్షులుగా విచ్చేయనున్నారు.

# చంద్రగ్రహణం సందర్భంగా

## శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం

## మూసి వేయబడును



ంపు సంభవించనున్న చంద్రగ్రహణం నేపథ్యంలో దేవస్థానంలో ఆగమ శాస్త్ర నియమాల ప్రకారం ఉదయం 6 గంటల నుంచి ఆలయ ద్వారాలు తాత్కాలికంగా ముసివేయబడును. గ్రహణ కాలములో ఎలాంటి దర్శనాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడవు. గ్రహణం ముగిసిన అనంతరం సంప్రోక్షణ శుద్ధి కార్యక్రమాలు నిర్వహించి, తిరిగి మరుసటి రోజు ఉదయం 6 గంటల నుంచి భక్తులకు దర్శనము పూజా కార్యక్రమాలు యధావిధిగా కల్పించబడును.

## దేశవ్యాప్తంగా శత జయంతి వేడుకలు

# కృష్ణారావు ఖ్యాతికి నిదర్శనం

**- పులిగడ్డలో ఎంవీ కృష్ణారావు శత జయంతి వేడుకలు ప్రారంభం**





**పులిగడ్డ మార్చి 2 లక్ష్యం న్యూస్**

పులిగడ్డ(అవనిగడ్డ): దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఎంవీ కృష్ణారావు శత జయంతి వేడుకలు వారి ఖ్యాతికి నిదర్శనం అని మండలి అభిమానులు అన్నారు. సోమవారం ఉదయం అవనిగడ్డ మండలం పులిగడ్డలో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలకు మండలి అభిమానులు, కూటమి నాయకుల ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. నియోజకవర్గ యువనాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ విచ్చేసి మచిలీపట్టణం - రేపల్లె జాతీయ రహదారి-216 టోల్ గేట్ సమీపంలోని కృష్ణారావు విగ్రహానికి పూలమాలలు వేసి శత జయంతి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా శత జయంతి కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ దివిసీమ సమగ్ర అభివృద్ధి నాడు మండలి వెంకట కృష్ణారావు, నేడు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదుతోనే సాధ్యమైందన్నారు. అనేక పోరాటాలతో పులిగడ్డ- పెనుమూడి హై లెవల్ బ్రిడ్జి, జాతీయ రహదారి-216 సాధించి, దివిసీమకు కోస్తా తీర ప్రాంతంతో సమర్థవంతమైన రవాణా మార్గం ఏర్పాటు చేసి, భవిష్యత్తులో బందరు పోర్ట్ ద్వారా విస్తరించే వ్యాపార, ఉపాధి రంగాల అభివృద్ధి అవకాశాలు దివిసీమ ప్రజలు అందుకునేందుకు ముందుచూపుతో సాకారం చేశారని తెలిపారు. ఇకనుంచి ఈ ఏడాది ఆగస్టు 4వ తేదీ జరిగే ఎంవీ కృష్ణారావు 101వ జయంతి వరకూ శత జయంతి వేడుకలు నిర్వహిస్తామని ప్రకటించారు.కార్యక్రమంలో మండలి అభిమానులు, కూటమి నాయకులు మండలి రామ్మోహన రావు, చెన్ను గాంధీ, మండలి శేషు, నాగిడి శివ నాగేశ్వరావు, మండలి హరిబాబు, చెన్ను బాబూరావు, చెన్ను శివాజీ, సింగోతు నాగమల్లేశ్వరావు, మండలి వెంకటేశ్వరావు, భోగాది రాధాకృష్ణ, నాగిడి రాంబాబు, భోగాది శ్రీనివాసరావు, మండలి రామకృష్ణ, మండలి ఉదయ భాస్కర్, మండలి సుధీర్, మండలి ప్రమోద్, మండలి శివప్రసాద్, నాగిడి శ్రీకాంత్, బొప్పన అభిషేక్, మండలి సాయి, టోల్ గేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత హోమియో వైద్య శిబిరం..



చల్లపలి:
స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో సోమవారం నిర్వహించిన ఉచిత హోమియో వైద్య శిబిరంలో 140 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా హోమియో మందులు పంపిణీచేశారు. విజయవాడకు చెందిన హోమియో వైద్యురాలు పావని వైద్య పరీక్షలు నిర్వహించారు. వికాస కేంద్ర ట్రస్టుబోర్డు సభ్యులు అడ్డాడ ప్రసాద్బాబు శిబిరాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో వి.వి.జి.కె.మూర్తి, సిద్దాబత్తుల వాసు, హర్షవర్ధన్, యార్లగడ్డ నాగమల్లేశ్వరి, ఏడుకొండలు, సిబ్బంది పాల్గొని సేవలు అందించారు.

## టిడిపి కేంద్ర కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న

# రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం మార్చి 2 లక్ష్యం న్యూస్**
టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర గారు పాల్గొని ప్రజల ఫిర్యాదులు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు సూచించారు.ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సంబంధిత సమస్యలపై ప్రజల నుండి విస్తృతంగా ఫిర్యాదులు రావడం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ అరాచక పాలనకు నిదర్శనం అని పేర్కొన్నారు.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్ని రకాల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తూ, అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళు_న్నామని మంత్రి కొల్లు రవీంద్ర గారు తెలిపారు.

# రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు



**కొండేపి మార్చి 2 లక్ష్యం న్యూస్:**





రైతు సంక్షేమాన్ని కాంక్షించి ప్రతి రైతుకు భరోసా కల్పించేందుకే మా కూటమి ప్రభుత్వం రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తుందని రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. సోమవారం ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం పైడిపాడు గ్రామంలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మా ప్రభుత్వం ఎప్పుడూ రైతుల అభ్యున్నతిని కోరుకుంటుందని తెలిపారు. ఇకపోతే జగన్కు పబ్లిసిటీ పిచ్చి అధికంగా ఉందని కాబట్టే రైతు వారి పాస్ పుస్తకాలపై జగన్ తన ఫోటోను ముద్రించుకొని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడని ఆరోపించారు. కార్యక్రమంలో మారిటం బోర్డు చైర్మన్ దామర్ల సత్య, అధికారులు రైతులు పాల్గొన్నారు.

# ఇసుక రీచ్ ల తనిఖీ చేసిన ఎస్ ఐ ఎన్ సి ప్రసాద్

కొల్లిపర మార్చి 02 (లక్ష్యం న్యూస్)
మండలంలోని కొల్లిపర, కొత్త బొమ్మవానిపాలెం, మున్నంగి ఇసుక రీచ్లను తనిఖీ చేసి, రీచ్ ల వద్ద విఆర్ఏలకు, ప్రభుత్వ పనులకు ఇసుక తోలుకునే ప్రతి ట్రాక్టర్ కి యం ఆర్ ఓ ఇచ్చే టోకెన్ మీద డేటు, టైము రాసి పంపాలని తెలియజేయడమైనది. అలాగే ట్రాక్టర్ డ్రైవర్లు ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలి, ప్రతి ట్రాక్టర్ ఇసుక మీద పట్టా కట్టుకునే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేయడమైనది. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే వారి మీద కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కొల్లిపర యస్.ఐ తెలియజేయడమైనది.



# రెవెన్యూ క్లినిక్ కు 5 అర్జీలు



**(చిన్నగంజాం) బాపట్ల బ్యూరో ఫిబ్రవరి 2 లక్ష్యం న్యూస్:**
సోమవారం చిన్నగంజాం తహసీల్దార్ వారి కార్యాలయంలో జరిగిన రెవిన్యూ క్లినిక్ కార్యక్రమంలో రీ సర్వే లో విస్తీర్ణం తప్పుగా నమోదు అయినందున సర్వే కొఱకు 4 అర్జీలు.. మరియు ఎలి కాలువ గురించి 1 అర్జీ మొత్తం 5అర్జీలు వచ్చాయి. సాధ్యమైనంత వరకు త్వరగా సమస్యను పరిష్కరిస్తామని రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డిఓ చంద్రశేఖర నాయుడు తహసిల్దార్ జీవిగుంట ప్రభాకర్ రావు, ఇంకా సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయ భూమిని ఓ ప్రైవేటు వ్యక్తికి ఎలా

# పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చారు

**– విచారణ జరిపించి చర్యలు తీసుకోండి అంటూ మీ కోసంలో అర్జీ సమర్పించిన దుర్గాప్రసాద్**





**మోపిదేవి మార్చి 2 లక్ష్యం న్యూస్**
దేవాలయ భూమి లో నిబంధనలకు విరుద్ధంగా పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు చేసిన అధికారిపై చర్య తీసుకోవాలని కోరుతూ సోమవారం కృష్ణా జిల్లా కలెక్టరేట్ మీ కోసం కార్యాలయంలో మోపిదేవి మండలం పెదప్రోలు పంచాయతీ పరిధిలోని శివరామపురం కు చెందిన బాల దుర్గా ప్రసాద్ అనే వ్యక్తి ఉన్నతాధికారులకు వినతి పత్రం అందించారు జిల్లా అధికారులకు అందించిన వినతి పత్రాన్ని సోమవారం స్థానిక విలేకరులకు ఆయన అందించగా వివరాల్లోనికి వెళితే మోపిదేవి లోని ప్రముఖ పుణ్యక్షేత్రము కు చెందిన భూమిలో ఓ వ్యక్తి పొజిషన సర్టిఫికెట్ కొరకు రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేయగా అప్పుడు ఆనాటి తాసిల్దార్ ఆ దరఖాస్తును తిరస్కరించారు తరువాత మరలా అదే వ్యక్తికి ఆ భూమిలోనే పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు చేస్తూ సర్టిఫికెట్ను జారీ చేశారు ఇది నిబంధనలకు విరుద్ధం కావడంతో అధికారులు తక్షణమే చర్య తీసుకుని సర్టిఫికెట్ మంజూరు చేసిన అధికారిపై చర్య తీసుకోవడంతో పాటు సమగ్ర విచారణ జరిపి చర్య తీసుకోవాలని ఆయన కోరారు

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన

# సుపరింటెండెంట్ ఇంజనీర్



కృష్ణా మచిలీపట్నం :
సోమవారం కలెక్టరేట్ పీజిఆర్ఎస్ మీటింగ్ హాల్ లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీసిపిడిసిఎల్ నూతన సుపరింటెండెంట్ ఇంజనీర్(రాజు)పి.రవీంద్రబాబు విజయవాడ డివిజన్ నుండి పదోన్నత పై కృష్ణా జిల్లాకు నియమించిన రాష్ట్ర ప్రభుత్వం

# అక్రెడిటేషన్ కార్డులు పంపిణీ





కృష్ణా మచిలీపట్నం :
ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను చేరవేయడంలో మీడియా పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని చాంబర్ నందు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు మంజూరైన అక్రెడిటేషన్ కార్డులు పంపిణీ చేశారు.





# ప్రజా సమస్యల

## పరిష్కార వేదిక

కృష్ణ మచిలీపట్నం :
సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ ఎమ్. నవీన్

# పరిపూర్ణ బాలల ఆశ్రమానికి ఆహార సరుకుల వితరణ

**తిరువూరు,మార్చి: 2 (లక్షం ప్రతినిధి )**




ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని పరిపూర్ణ బాలల ఆశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించబడింది.సబ్ ట్రెసరరీ ఆఫీసర్ (ఉప ఖజానాధికారి)గా బాధ్యతలు నిర్వహిస్తున్న లక్కెనబోయిన సునీత కుమారి ఆశ్రమాన్ని సందర్శించి, అక్కడి బాలబాలికలకు అవసరమైన రైస్, కందిపప్పు, వంటనూనె తదితర నిత్యావసర ఆహార సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ, అనాథ మరియు నిరుపేద పిల్లలకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. చిన్నారుల విద్యాభివృద్ధి, ఆరోగ్య పరిరక్షణకు తమ వంతు సహకారం ఎప్పుడూ కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఆశ్రమ నిర్వాహకులు ఆమెకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ సహాయం పిల్లల ఆహార అవసరాలను తీర్చడంలో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. స్థానికులు కూడా ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. సామాజిక సేవలో ముందుండే సునీత గారి సేవా స్ఫూర్తి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.




మైలవరం, మార్చి :2 (లక్ష్యం ప్రతినిధి )

డా. లకిరెడ్డి హనిమిరెడ్డి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలోఅనే అంశంపై ఆరు రోజుల సర్టిఫికేషన్ కోర్సు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం మరియు IQAC సంయుక్త సహకారంతో నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిసోర్స్ పర్సన్ శ్రీ తేజేశ్వర్ హాజరై విద్యార్థులకు = ప్రోగ్రామింగ్ ప్రాధాన్యత, డేటా అనలిటిక్స్ రంగంలో ఉన్న అవకాశాలు, మరియు ప్రస్తుత పరిశ్రమ అవసరాల గురించి వివరించారు. అలాగే ఎం. దుర్గా ప్రసాద్ విద్యార్థులకు ప్రాయోగిక పరిజ్ఞానం, కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ . ఇల్లా రవి మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అలవర్చుకోవడం ద్వారా భవిష్యత్‌లో మెరుగైన ఉపాధి అవకాశాలను పొందగలరని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీ పి. రంగారావు ఈ తరహా శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి దోహదపడతాయని పేర్కొన్నారు.IQAC కోఆర్డినేటర్ శ్రీమతి బి. సుభాషిణి కార్యక్రమం లక్ష్యాలను వివరించగా, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. ఎన్. వెంకటాద్రి కోర్సు నిర్మాణం, శిక్షణ విధానం, మరియు సర్టిఫికేషన్ వివరాలను తెలియజేశారు. ఈ ఆరు రోజుల కోర్సులో విద్యార్థులకు = ప్రోగ్రామింగ్ భాషలో ప్రాథమికాలు, డేటా విశ్లేషణ, గ్రాఫికల్ ప్రదర్శనలు, మరియు ప్రాజెక్ట్ ఆధారిత శిక్షణ అందించబడుతుంది. కోర్సు పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేయబడతాయి. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# క్రికెట్ & ఫిట్ నెస్ విభాగాలలో ఉచిత సమ్మర్ క్యాంపు.




**మైలవరం,మార్చి :2 (లక్ష్యం ప్రతినిధి )**

లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో క్రికెట్ & ఫిట్ నెస్ విభాగాలలో ఉచిత సమ్మర్ క్యాంపు.స్థానిక లకి రెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ లో ఫ్రీ సమ్మర్ క్యాంపు.క్రికెట్ & ఫిట్ నెస్ విభాగాలలో కోచింగ్ క్యాంపు ని ఎన్టీఆర్ జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ అనుబందంగా ఈ నెల 16 నుండి ఉచితంగా శిక్షణను ఇచ్చుటకు ప్రిన్సిపాల్ డా.కె అప్పారావు ,ప్రెసిడెంట్ శ్రీ.జి.శ్రీనివాస రెడ్డి పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఈ కోచింగ్ లో భాగంగా క్రికెట్ మరియు ఫిట్నెస్ లో అన్ని వయసుల వారికి శిక్షణ, బాలికలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుంది ఈ శిక్షణ 25 సంవత్సరాలు అనుభవం ఉన్న డా. రాజ్ కుమార్ , ఫిసికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి మరియు ఎన్టీఆర్ జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ వారి పర్యవేక్షణలో జరుగుతుందని ఈ అవకాశాన్ని మైలవరం మరియు చుట్టుపక్కల నివాసకులు వినియోగించుకోవచ్చని తెలియచేసారు. ఇటువంటి కార్యక్రమాలు చేయుటలో లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ మానేజ్మెంట్ ఎల్లవేళలా ముందుంటుందని ఈ సందర్బంగా తెలియచేసారు.. ఈ ఉచిత శిక్షణ ముఖ్య ఉద్దేశం అందరు ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్యంతోనే ఏదైనా సాధించవచ్చని తెలియచేసారు. ఈ శిక్షణలో పాల్గొనుటకు ఆశక్తి కలిగిన వారు ఎన్టీఆర్ జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ సెక్రెటరీఖ . స్వామి- 8142143653 సంప్రదించగలరు.

# పెనుమల్లి ఫోక్సా కేసు కొట్టివేత..

**- కృష్ణాజిల్లా పొక్స కోర్టు తీర్పు**

**మచిలీపట్నం, మార్చి 2 లక్ష్యం న్యూస్**

గుడివాడ డి.ఎస్.పి పోలీస్ పరిధిలోని ముదినేపల్లి మండలం పెనుమల్లి శివారు సింగవరం గ్రామం చెందిన యువకుడు పై 2021 పోక్స కేసును కొట్టివేస్తూ కృష్ణాజిల్లా పొక్స కోర్ట్ న్యాయమూర్తి గాజుల వెంకటేశ్వర్లు సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ముదినేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముదినేపల్లి మండలం పెనుమల్లి శివారు సింగవరం గ్రామానికి చెందిన వేము రవితేజ(20) అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు గురి చేశాడని అతని తల్లిదండ్రులు కూడా యువతి కుటుంబంపై దాడికి పాల్పడ్డారని పేర్కొంటూ 2021 జులై రెండవ తేదీన మైనర్ బాలిక తల్లి ముదినేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ కేసును అప్పటి ఎస్సై వి. రవిచంద్ర కుమార్ ఎఫ్ఐఆర్ నమోదు చేయగా గుడివాడ డి.ఎస్.పి ఎన్ సత్యానందం కేసు దర్యాప్తు చేసి 21 మంది సాక్షులతో చార్జి షీట్ వేసినారు..కేసు విచారణలో నిందితుడిపై పొక్స చట్టం కు సంబంధించిన తగిన సాక్షాదారాలు లేకపోవడంతో కేసు కొట్టివేస్తూ న్యాయమూర్తి గాజుల వెంకటేశ్వర్లు తీర్పు చెప్పారు. నిందితుడు తరపున న్యాయవాదులు లంకిశెట్టి బాలాజీ లంకిశెట్టి సాయి ఫణి సంతోష్ , జె. సువర్ణ రాజు న్యాయవాదులుగా వ్యవహరించారు

# శ్రీ శ్రీ శ్రీ బాల ఆరేటమ్మ అమ్మవారి తిరుణాల మహోత్సవము లో పాల్గొన్న మాజీ మంత్రి జోగి రమేష్










రెడ్డిగూడెం, మార్చి 2 : (లక్ష్యం ప్రతినిధి)

రెడ్డిగూడెం మండలం కొత్త నాగులూరు లో వెంచి ఉన్న శ్రీ శ్రీ శ్రీ బాల ఆరేటమ్మ తిరుణాల మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు ప్రసాదాన్ని అందించిన మాజీ మంత్రివర్యులు మరియు మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ జోగి రమేష్ ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పార్టీ విజయ్ భాస్కర్ రెడ్డి వెంకటరెడ్డి నాగులూరు నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సుగాలి రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలి .గిరిజన సంఘాల నాయకులు.

**కారంపూడి. మార్చి 2. (లక్ష్యం న్యూస్)**

మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం సింగారుట్ల తండా సనిగండ్ల పంచాయతీకి చెందిన ఎస్టీ తెగకు చెందిన సుగాలి కులస్తులు సుమారుగా 6 తరాలుగా 362 ఎకరాల వ్యవసాయ భూమిని సాగు చేసుకుంటున్నారు. ఆవ్యవసాయ భూమిని ఇటీవల కాలంలో జిల్లా అధికారులు సర్వే చేశారు. భూమిపై హక్కు కల్పిస్తూ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లాను సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ మేరకు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సంజన సింహాకు పరిశీలించాలని కోరారు. రెవిన్యూ క్లినిక్ లో భాగంగా కారంపూడి మండల





తాహసిల్దార్ , దేవదాయ శాఖ అధికారులతో మాట్లాడి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ భూమిని నమ్ముకుని వ్యవసాయం చేసే సుగాలి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేసి, ప్రభుత్వ పథకాలు వర్తింప చేసే విధంగా అధికారులు చేయాలని కోరారు. గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కోటా నాయక్, గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్, ఏఐవైఎఫ్ నాయకులు బి.రాంబాబు నాయక్, బి.దావీదు, రైతులు వెంకటేష్ నాయక్, ఆర్ .బాలు నాయక్, ఆర్ .గోంగూ నాయక్, ఆర్ .చిన్న నాయక్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతును ఆదుకోండి... కలెక్టర్ కు వినతి

చీరాల మార్చి 2 లక్ష్యం న్యూస్:

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర అందేలా చర్యలు తీసుకోవాలనీ, ప్రైవేటు దళారుల చేతిలో నలిగిపోతున్న మొక్కజొన్న రైతును ఆదుకోవలంటూ చీరాల రైతు సంఘం నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ కు అందించారు. సోమవారం బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ కు అర్జీ అందించారు. ఈ సందర్భంగా అర్జీదారులు కలెక్టర్ కువారి సమస్యలు చెప్పుకుంటూ, చీరాల నియోజకవర్గంలో పలు గ్రామాల్లో మొక్కజొన్న పంట వేయగా పంట చేతికొచ్చే సరికి ప్రైవేటు వ్యాపారస్తులు 1700 రూపాయలు కొనుగోలు చేస్తున్నారనీ, కానీ ప్రభుత్వం మద్దతు ధర 2400 ఉన్నా రైతులు ప్రభుత్వం సూచించిన మద్దతు ధర పొందలేక బాగా నష్టపోతున్నారని నివేదించారు. వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కలెక్టర్ కి విన్నవించారు. సమస్యను గుర్తించి వెంటనే స్పందించిన



కలెక్టర్ సంబంధిత అధికారులు పిలిచి వెంటనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయవలస వలసినదిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీరాల వైయస్సార్ రైతు విభాగ అధ్యక్షులు, ఇంకా గండూరి వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందుకు హాజరైన ఎమ్మెల్యే ప్రత్తిపాటి


# మున్సిపల్ చైర్మన్ రఫాని

**- మూడో రోజు లో భాగంగా సుభాని నగర్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు.**















చిలకలూరిపేట, మార్చి - 02 (లక్ష్యం న్యూస్)

పట్టణంలోని సుభాని నగర్ ప్రాంతంలో ముస్లిం సోదరులకు మున్సిపల్ చైర్మన్ రఫాని ఆధ్వర్యంలో మూడో రోజు ఇఫ్తార్ విందును అత్యంత వైభవంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరయ్యారు.

ముస్లిం సోదరులకు ప్రత్తిపాటి తన సహస్తాలతో ఇఫ్తార్ విందును వడ్డించారు. వారితో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక దువా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులందరికీ రంజాన్ మాస శు భాకాంక్షలు తెలియజేశారు.ముస్లింల సంక్షేమానికి టీడీపీ కట్టుబడి ఉంది. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఎప్పుడూ ముస్లింల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని గుర్తుచేశారు. గతంలో టీడీపీ హయాంలో ముస్లింల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.కమ్యూనిటీ హాళ్లు, షాదీఖానాల నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేశాం.ముస్లిం మైనారిటీల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి పెద్ద ఎత్తున కృషి చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రఫానితో పాటు మార్కెట్ యార్డ్ చైర్మన్ కరిముల్లా, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెల్లూరు సదాశివరావు, టీడీపీ మండల అధ్యక్షుడు మదన్మోహన్, కౌన్సిలర్ మౌలాలి, టీడీపీ నాయకులు వహాబ్, మరియు స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో శ్రీరామనవమి కళ్యాణోత్సవం

## సమీక్షా భేటిలో పాల్గొన్న మంత్రి పొంగులేటి

భద్రాద్రి కొత్తగూడెం లక్ష్యం న్యూస్

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం నందు మార్చి 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న వసంతపక్ష తిరు కళ్యాణ సమాహ్నిక బ్రహ్మోత్సవాలతోపాటు ఈనెల 27వ తేదీన జరగనున్న శ్రీరామనవమి కళ్యాణం ఏర్పాటులకు సంబంధించి సమీక్ష సమావేశం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం నందు జిల్లాలో ఉన్నటువంటి వివిధ శాఖల అధికారులతో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి మరియు గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిర్వహించారు.. ఈ సమీక్ష సమావేశంలో భాగంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం రామాలయంలో ఈనెల18వ తేదీన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణము మరియు పట్టాభిషేకం మహోత్సవాల కోసం ఏర్పాట్లపై ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు.... దీనిలో భాగంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి వచ్చేటువంటి భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని భక్తులకు మజ్జిగ మరియు మంచినీరు ప్యాకెట్లు అందించాలని ఆయన సూచించారు . సీతారాముల వారి కళ్యాణానికి ముఖ్యమంత్రి వచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసులు జాగ్రత్తలు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు ...భద్రాచలం నుండి పర్ణశాల వెళ్లేటువంటి రోడ్డు మార్గం గుంతలు గుంతలు గా ఉండని వాటన్నిటిని వెంటనే ఆర్ అండ్ బి శాఖ అధికారులు మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈసారి రాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరగాలని భద్రాచలం బ్రిడ్జిపై కూడా లైటింగ్ ఏర్పాట్లను చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు..భక్తులకు లడ్డూ ప్రసాదం ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు చేపట్టాలని ఆలయ అధికారులను ఆయన ఆదేశించారు ఆ విధంగా లడ్డూను తయారుచేసి తాజా లడ్డూలు భక్తులకు అందజేయాలని మరియు లడ్డులో నాణ్యత లోపాలు తలెత్తకుండా చూడాలని ఆయన ఫుడ్ ఇన్స్పెక్టర్లకు సూచనలు చేశారు..

## సంపూర్ణ చంద్ర గ్రహణం

## మంగళవారం యాద్రాద్రి ఆలయం మూసివేత



యాదగిరిగుట్ట లక్ష్యం న్యూస్

మంగళవారం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం మూసివేయనున్నారు. ఆలయ ఈఓ భవాని శంకర్ మాట్లాడుతూ × రేపు ఉదయం 7 గంటల నుండి ఎల్లుండి ఉదయం 3 గంటల వరకు ఆలయం మూసివేస్తాం. ఎల్లుండి ఉదయం 3గంటలకు ఆలయాన్ని తెరిచి గ్రహణ దోష పరిహారార్థం సంప్రోక్షణ ఆలయ శుద్ధి చేయనున్నామని అన్నారు. సంప్రోక్షణ ఆలయ శుద్ధి అనంతరం నిత్యా పూజలు నిర్వహించి భక్తులను స్వామి వారి దర్శనాలకు అనుమతించనున్నారు

## కవిత త్వరలో సొంతంగా రాజకీయ అడుగులు



హైదరాబాద్, మార్చి 2,లక్ష్యం న్యూస్

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సుదీర్ఘ కాలం సాగిన ఉత్కంఠకు రౌస్ అవెన్యూ కోర్టు తీర్పుతో తెరపడింది. మాజీ ఎమ్మెల్సీ కవితకు ఈ కేసులో క్లీన్ చిట్ లభించడం బీఆర్ఎస్ శ్రేణులకు పెద్ద ఊరటనిచ్చినప్పటికీ, ఈ తీర్పు అనంతరం చోటుచేసుకున్న పరిణామాలు పార్టీలోనూ, కల్వకుంట్ల కుటుంబంలోనూ పెను తుపానును సృష్టించాయి. ముఖ్యంగా కేటీఆర్ చేసిన ఒక ట్వీట్, దానికి కవిత ఇచ్చిన కౌంటర్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయికోర్టు తీర్పు వెలువడిన వెంటనే కేటీఆర్ స్పందించారు. ఈ కేసు కేవలం రాజకీయ కక్ష సాధింపు అని కొట్టిపారేశారు. అయితే, తన విశ్లేషణలో ఆయన ఒక కీలక వ్యాఖ్య చేశారు. "ఢిల్లీ లిక్కర్ స్కామ్ అనే కల్పిత గాథ వల్ల అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ రాజకీయంగా బలి అయింది " అని పేర్కొన్నారు. కవితకు న్యాయం జరిగిందని చెబుతూనే, ఈ కేసు వల్లే పార్టీ ఓడిపోయిందనే అర్థం వచ్చేలా ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి.కేటీఆర్ చేసిన విశ్లేషణపై కవిత తీవ్రంగా మండిపడ్డారు. పార్టీ ఓటమిని తన ఖాతాలో వేయడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. "బీఆర్ఎస్ ఓటమికి నీ అహంకారమే కారణం, నాపై తప్పుడు ప్రచారాలు ఆపాలి" అంటూ ఆమె ఎక్స్ వేదికగా ఘాటుగా స్పందించారు. తాను జైలులో ఉన్న సమయంలో పార్టీ గానీ, అగ్ర నాయకత్వం గానీ కనీసం ఒక ప్రెస్ మీట్ పెట్టి కూడా తనకు అండగా నిలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసు తన వ్యక్తిగత లాభం కోసం జరిగింది కాదని, పార్టీ ప్రయోజనాల కోసం పోరాడుతుంటే తనను ఒంటరిని చేశారని ఆమె ఆరోపించారు. నిరుద్యోగం, హామీల అమలులో వైఫల్యం వంటి కారణాల వల్ల పార్టీ ఓడిపోతే, ఇప్పుడు ఆ నెపాన్ని తనపైకి నెట్టడం సరికాదని ఆమె స్పష్టం చేశారు.ఈ వివాదం కేవలం అన్నాచెల్లెళ్ల మధ్య చిన్నపాటి ఘర్షణ మాత్రమే కాదు, దీని వెనుక లోతైన రాజకీయ కోణాలు ఉన్నాయి. కేసు గెలిచిన తర్వాత కవిత తన రాజకీయ ఇమేజ్‌ను తిరిగి పుంజుకోవాలని చూస్తున్నారు. కానీ కేటీఆర్ వ్యాఖ్యలు ఆమెను పార్టీకి నష్టం కలిగించిన వ్యక్తిగా చిత్రించేలా ఉన్నాయని ఆమె భావిస్తున్నారు. కవిత త్వరలో సొంతంగా రాజకీయ అడుగులు వేయబోతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో ఆమె తనపై ఉన్న లిక్కర్ స్కామ్ ముద్రను కోర్టు ద్వారా చెరిపేసుకున్న తరుణంలో, సొంత అన్నయ్యే దాన్ని పార్టీ ఓటమికి కారణంగా చూపడం ఆమెకు మింగుడుపడటం లేదు.లిక్కర్ స్కామ్ కేసులో న్యాయపరంగా కవిత విజయం సాధించినా, రాజకీయంగా మాత్రం కుటుంబంలో చిచ్చు రేపింది. కేటీఆర్ అహంకారం వల్ల ఓడిపోయామని కవిత, కవిత కేసు వల్లే పార్టీ దెబ్బతిందని కేటీఆర్ పరోక్షంగా వాదించుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మరి ఢిల్లీ లిక్కర్ స్కాంలో క్లీన్ చిట్ వచ్చిన తర్వాత కూడా అన్నాచెల్లెళ్లు ఇలా బహిరంగంగా విమర్శించుకోవడం ఆసక్తి రేపుతోంది.?

## రికార్డులు బ్రేక్.. అత్యధిక గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదు

హైదరాబాద్, మార్చి 2,లక్ష్యం న్యూస్

తెలంగాణలో విద్యుత్ వినియోగం గరిష్ఠ స్థాయికి చేరుకుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇవాళ 6,267 మెగావాట్లకు చేరుకుంది. దీనికి కారణంగా ఎండల తీవ్రత పెరగటమేనని టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ వెల్లడించారు. రానున్న రోజుల్లో మరింత విద్యుత్ వినియోగం ఉంటుందని అందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. ఈసారి ఫిబ్రవరి రెండో వారం నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఉదయం 8 తర్వాత నుంచే ఎండలు భగ భగ మండుతున్నాయి. మధ్యాహ్నం సమయానికి కాలు బయట పెట్టలేని పరిస్థితి. ఇక రాత్రి సమయాల్లో తీవ్రమైన ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలను ఆశ్రయిస్తున్నారు. ఫలితంగా రాష్ట్రంలో విద్యుత్ వినియోగం విపరీతంగా పెరిగింది. విద్యుత్ వినియోగంలో సరికొత్త రికార్డులు నమోదవుతున్నాయి. టీజీఎన్‌పీడీసీఎల్ చరిత్రలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా ఫిబ్రవరి చివరి వారంలో శనివారం గరిష్ట విద్యుత్ డమాండ్ 6,057 మెగావాట్లు నమోదు అయింది.తాజాగా ఆ రికార్డు సైతం చెరిగిపోయింది. ఇవాళ చరిత్రలోనే అత్యధిక గరిష్ట విద్యుత్ డిమాండ్ 6,267 మెగావాట్లు నమోదైనట్లు టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి వెల్లడించారు. శనివారం నమోదైన హై పీక్ డిమాండ్ కొన్ని గంటల వ్యవధిలోనే అధిగమించిపోయిందని చెప్పారు. టీజీఎన్‌పీడీసీఎల్ చరిత్రలో ఇది ఒక మైలురాయిగా నిలిచిందని ఆయన స్పష్టం చేశారు. రోజురోజుకు ఎండలు మండిపోతుండటంతో విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరుగుతోందని వెల్లడించారు. అయినా సరే ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు తాము ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.డిమాండ్ ఎంత పెరిగినా విద్యుత్ సరఫరాలో అంతరాయం రాకుండా విద్యుత్ అందించేందుకు సంస్థ పూర్తిగా సమాయత్తమై ఉందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ఉన్నతాధికారుల పర్యవేక్షణ, దిశానిర్దేశంతో తెలంగాణ విద్యుత్ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే తమ లక్ష్యమని అన్నారు. రానున్న రోజుల్లో డిమాండ్ మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అందుకు సంస్థ పూర్తిగా సిద్ధంగా ఉందని.. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా చర్యలు తీసుకుంటున్నామని సీఎండీ వివరించారు.కాగా, ఈ ఏడాది వడగాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని ఇప్పటికే ఐఎండీ స్పష్టం చేసింది. మార్చి చివరి వారం నుంచి మే వరకు వడగాలుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ముఖ్యంగా హైదరాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లో దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# ఎక్కడికక్కడ విమానాలు రద్దు

న్యూఢిల్లీ మార్చి 2,లక్ష్యం న్యూస్

మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న రాజకీయ ఉద్రిక్తతలు ఇప్పుడు భారతీయు ప్రయాణ ప్రణాళికలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతున్నాయి. మార్చి 1వ తేదీ ఆదివారం నాడు, భారతీయ విమానయాన సంస్థలకు చెందిన 350 కి పైగా విమానాలు రద్దు అయ్యాయి. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ) తాజా డేటా ప్రకారం, మధ్యప్రాచ్య గగనతలంలో విధించిన ఆంక్షల కారణంగా విమానయాన రంగంలో ఈ పెద్ద అంతరాయం ఏర్పడింది. ప్రారంభంలో 444 విమానాలు రద్దు అవుతాయని భావించినప్పటికీ, ఈ సంఖ్య 350కి పరిమితం కావడం ఉపశమనం కలిగించింది.ఫిబ్రవరి 28న 410 దేశీయ విమానాలు రద్దు చేస్తున్నట్లు విమానయాన మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దేశంలోని అత్యంత రద్దీగా ఉండే విమానాశ్రయాలు ఈ అంతర్జాతీయ సంక్షోభం భారాన్ని భరిస్తున్నాయి. ఖఎ వర్గాల సమాచారం ప్రకారం, ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో 100 విమానాలు నిలిచిపోగా, ముంబై విమానాశ్రయంలో 125 విమానాలు రద్దు అయ్యాయి.తాజా ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, భారతదేశంలోని అన్ని ప్రధాన విమానాశ్రయాలను అప్రమత్తంగా ఉంచారు. మంత్రిత్వ శాఖ, విమానయాన సంస్థలు, విమానాశ్రయ నిర్వాహకులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. ప్రయాణీకుల రద్దీని నిర్వహించడానికి, అవసరమైన సహాయం అందించడానికి, ఏదైనా ఊహించని మళ్లింపులను సజావుగా నిర్వహించడానికి విమానాశ్రయాలలో సీనియర్ అధికారులను నియమించారు.ఈ సంక్షోభం దేశీయ మార్గాలకే పరిమితం కాలేదు. టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా ఆదివారం 22



అదనపు అంతర్జాతీయ సర్వీసులను రద్దు చేసింది. దీంతో, మధ్యప్రాచ్య సంక్షోభం కారణంగా ఎయిర్ ఇండియా రద్దు చేసిన మొత్తం అంతర్జాతీయ విమానాల సంఖ్య ఇప్పుడు 50కి చేరుకుంది. మధ్యప్రాచ్య గగనతలాన్ని ఉపయోగించి ఎంపిక చేసిన అంతర్జాతీయ విమానాల సస్పెన్షన్‌ను ఎయిర్‌లైన్ మార్చి 2 వరకు పొడిగించింది.పరిస్థితిని జాగ్రత్తగా అంచనా వేసిన తర్వాత ఈ ముందు జాగ్రత్త చర్య తీసుకున్నట్లు ఎయిర్‌లైన్ యాజమాన్యం తెలిపింది. స్పైస్‌జెట్ మార్చి 2, 2026 వరకు భారతదేశం ? యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (జంఇ) మధ్య 33 విమానాలను కూడా రద్దు చేసింది. లుఫ్తాన్సా, ఎమిరేట్స్ వంటి గ్లోబల్ ఎయిర్‌లైన్స్ కూడా కార్యకలాపాలను తీవ్రంగా ప్రభావితం చేశాయి.రీఫండ్ ? రీషెడ్యూల్ కోసం నియమాలు ఏమిటి?ముందస్తుగా టిక్కెట్లు బుక్ చేసుకున్న, అత్యవసర ప్రయాణాలు చేస్తున్నవారు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అయితే, ఈ క్లిష్ట సమయంలో ఆర్థిక నష్టం నుండి కస్టమర్లను రక్షించడానికి విమానయాన సంస్థలు ప్రయత్నించాయి. ఇండిగో, ఎయిర్ ఇండియా రెండూ మధ్యప్రాచ్యానికి, అక్కడి నుండి ప్రయాణించేవారికి అదనపు ఖర్చు లేకుండా టిక్కెట్లను రీషెడ్యూల్ చేయడం లేదా పూర్తి వాపసు పొందే అవకాశాన్ని ప్రకటించాయి. మార్చి 7 వరకు ప్రయాణానికి ఫిబ్రవరి 28న లేదా అంతకు ముందు బుక్ చేసుకున్న టిక్కెట్లకు పూర్తి మినహాయింపు వర్తిస్తుందని ఇండిగో స్పష్టం చేసింది. మరోవైపు, ఎయిర్ ఇండియా ఫిబ్రవరి 28 వరకు చేసిన బుకింగ్‌లకు (మార్చి 5 వరకు షెడ్యూల్ చేసిన ప్రయాణానికి) అదే ప్రయోజనాన్ని పొడిగించింది.

# కమలం గూటికి కామ్రేడ్లు..

కోల్ కత్తా, మార్చి 2,లక్ష్యం న్యూస్

భారత రాజకీయాల్లో సిద్ధాంతపరంగా లెఫ్ట్, రైట్ పార్టీలు కమ్యూనిస్టులు, బీజేపీ. రెండు పార్టీల్లో ఉన్నవారు ఉప్పునిప్పులా ఉంటారు. కానీ విచిత్రం బీజేపీ కమ్యూనిస్టుల క్యాడర్ ను తమలో కలిపేసుకుంటోంది. ఇదేం మాయ అని అందరూ ఆశ్చర్యపోవాల్సి వస్తోంది.ఒకప్పుడు కమ్యూనిస్టులకు కంచుకోటలుగా ఉన్న త్రిపుర, పశ్చిమ బెంగాల్, ప్రస్తుతం కేరళలో బీజేపీ అనూహ్యంగా బలపడటం వెనుక ఒక పక్కా రాజకీయ మాయాజాలం కనిపిస్తోంది. పశ్చిమ బెంగాల్, త్రిపురలలో కమ్యూనిస్టుల పతనం తర్వాత క్షేత్రస్థాయి కేడర్‌కు రక్షణ కరువైన వేళ, అధికార తృణమూల్ కాంగ్రెస్ వంటి శక్తుల దాడులను తట్టుకోవడానికి వారు బలమైన ప్రత్యామ్నాయంగా బీజేపీని ఆశ్రయించారు. కానీ కేరళలో మాత్రం భిన్నమైన వ్యూహాన్ని బీజేపీ అమలు చేస్తోంది.కమ్యూనిస్టుల ఓటు బ్యాంక్ నిరుపేదలు. పోరాటాలు చేస్తారు కానీ ఆ ఫలితాలు వస్తాయో రావో తెలియదు.కానీ మోదీ.. ఆ పోరాటాలు లేకుండానే వారికి కావాల్సినవి సమకూరుస్తున్నారు. అట్టడుగు వర్గాల సంక్షేమం అనే నినాదాలను బీజేపీ తనదైన శైలిలో అందిపుచ్చుకుంది. ప్రధాని మోదీ నాయకత్వంలో అమలు చేస్తున్న ఉచిత



బియ్యం, గ్యాస్ కనెక్షన్లు, పక్కా ఇళ్లు వంటి పథకాలు కమ్యూనిస్టుల సంప్రదాయ ఓటు బ్యాంకైన పేదలు, కార్మికులను సూటిగా ఆకర్షించాయి. దీనికి సాంస్కృతిక జాతీయవాదం తోడవడంతో, అంతర్జాతీయవాదం కంటే దేశభక్తి, భద్రత వైపు ప్రజలు మొగ్గు చూపారు. సిద్ధాంతాల కంటే దైనందిన జీవితంలో స్పష్టమైన మార్పును చూపడం ద్వారా బీజేపీ కమ్యూనిస్టుల పునాదులను కదిలించగలిగింది.కేరళలో ఇప్పటికీ సీపీఎం, కాంగ్రెస్ మధ్యే ప్రధాన పోరు సాగుతున్నప్పటికీ, బీజేపీ ఓటు శాతం నిలకడగా పెరుగుతోంది. శబరిమల వంటి భావోద్వేగ అంశాలు, స్థానిక హిందూ ధర్మ రక్షణ నినాదాలతో కమ్యూనిస్టు అనుకూల హిందూ ఓటర్లను తనవైపు తిప్పుకోవడంలో బీజేపీ విజయం సాధిస్తోంది. త్రిపురలో 25 ఏళ్ల కమ్యూనిస్టు పాలనను కూల్చిన వ్యూహాన్నే ఇక్కడ కూడా అమలు చేస్తూ, మూడవ ప్రత్యామ్నాయం నుండి ప్రధాన ప్రత్యర్థిగా ఎదిగేందుకు బీజేపీ పావులు కదుపుతోంది. సామాజిక వర్గాల వారీగా ఓట్లను చీల్చడం ద్వారా కమ్యూనిస్టు పట్టును సడలించడం ఈ వ్యూహంలో భాగం.కమ్యూనిస్టు నేతలు ప్రజలకు దూరమై, గ్రామాల్లో శూన్యం ఏర్పడిన చోట రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శాఖలు సేవా కార్యక్రమాల ద్వారా పాతుకుపోయాయి. గ్రామస్థాయిలో ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, కమ్యూనిస్టుల పనితీరును అధ్యయనం చేసి వారి ఎత్తుగడలనే చిత్తు చేస్తూ ఆరెస్సెస్ కార్యకర్తలు బీజేపీకి మార్గం సుగమం చేస్తున్నారు. ఈ పక్కా ప్రణాళికతోనే కమ్యూనిస్టులను బలహీనం చేస్తూ, వారి కోటల్లోనే బీజేపీ తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది. ముందు ముందు కమ్యూనిస్టులు మరింత బలహీనపడటం ఖాయంగా కనిపిస్తోంది.

# రేవంత్ యూ టర్న్ వెనుక...

హైదరాబాద్, మార్చి 2, లక్ష్యం న్యూస్

ముందూ వెనుకా ఆలోచించకుండా నిర్ణయాలు తీసుకోవడం, వాటిని గుట్టుగా అమలు చేయాలనుకోవడం, తీరా అవి బయటపడి వివాదాస్పదమయ్యాక మిన్నకుండిపోవడమో లేదా వెనక్కి తీసుకోవడమో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పరిపాటిగా మారింది. హైడ్రా కూల్చివేతల నుంచి ఖమ్మం భూముల వ్యవహారం వరకు ఇదే ధోరణి కనిపించింది. తాజాగా, గత కేసీఆర్ ప్రభుత్వం స్వరూపానంద స్వామికి కేటాయించిన అత్యంత ఖరీదైన కోకాపేట భూముల విషయంలోనూ రేవంత్ సర్కార్ చివరకు వెనక్కి తగ్గాల్సి వచ్చింది.విశాఖ శారదాపీఠం నిర్వాహకులు స్వరూపానంద స్వామి గురించి తెలిసిన వారు చాలా మందే ఉన్నారు. ఆయన పీఠానికి సంప్రదాయ శారదాపీఠాలతో సంబంధం లేకపోయినప్పటికీ, రాజకీయ పలుకుబడితో ఆయన తన ప్రభావాన్ని చాటుకున్నారు. తొలుత సుబ్బరామిరెడ్డి సౌజన్యంతో, ఆపై తన చతురతతో జగన్, కేసీఆర్ వంటి నేతల వద్ద ప్రాపకం సంపాదించారు. కేసీఆర్ కు ఉన్న ఆధ్యాత్మిక విశ్వాసాలను, హోమాలపై ఉన్న ఆసక్తిని అనుకూలంగా మలచుకుని, రాజశ్యామల యాగాలు నిర్వహించి ప్రతిఫలంగా కోకాపేటలో అత్యంత విలువైన భూములను కేటాయింపజేసుకోగలిగారు.ఆంధ్రప్రదేశ్‌లో జగన్ మోహన్ రెడ్డి హయాంలో స్వరూపానంద చలాయించిన పెత్తనం అంతా ఇంతా కాదు. విశాఖలో ఏకంగా ఒక కొండనే రాయించుకోవడమే కాకుండా, తిరుమలలో నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు చేపట్టారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ భూకేటాయింపులను రద్దు చేసి, కఠిన నిర్ణయాలు తీసుకోవడంతో ఆయన అక్కడ పట్టు కోల్పోయారు. దీంతో కోకాపేటలో కేసీఆర్ ఇచ్చిన భూమినే తన ప్రధాన కేంద్రంగా మార్చుకోవాలని ఆయన భావించారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ భూకేటాయింపులను రద్దు చేసి ఉంటే పరిస్థితి వేరుగా ఉండేది, కానీ ఆలస్యంగా స్పందించడం వల్ల ఇప్పుడు సమస్య సంక్లిష్టంగా మారింది. 2019లో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేట (నియోపోలిస్) లోని సర్వే నంబర్ 240లో రెండు ఎకరాల అత్యంత విలువైన భూమిని విశాఖ శారదా పీఠానికి కేటాయించింది. వేద పాఠశాల, రాజశ్యామల ఆలయం, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ కోసం కేవలం ఎకరా ఒక్క రూపాయికే (మొత్తం రూ. 2) నామమాత్రపు ధరతో ఈ కేటాయింపులు జరిగాయి. మార్కెట్ విలువ ప్రకారం వందల కోట్లు పలికే భూమిని ఇలా ఉచితంగా ఇవ్వడంపై అప్పట్లోనే తీవ్ర విమర్శలు వచ్చాయి. హైకోర్టులో కూడా దీనిపై పిటిషన్లు దాఖలయ్యాయి.ప్రస్తుత రేవంత్ సర్కార్ ఈ భూమిని తిరిగి తీసుకోవాలని నిర్ణయించింది. ఇందుకు కొన్ని కారణాలను ప్రభుత్వం చెప్తోంది. కోకాపేట్ నియోపోలిస్ ప్రాంతం సముద్ర మట్టానికి 592 మీటర్ల ఎత్తులో ఉంటుంది. ఈ ఎత్తైన ప్రదేశంలో రిజర్వాయర్ నిర్మిస్తే, గ్రావిటీ ద్వారా నియోపోలిస్, చుట్టుపక్కల ప్రాంతాలకు పంపింగ్ అవసరం లేకుండా నీటి సరఫరా చేయవచ్చని ప్రభుత్వం చెబుతోంది. రాజకీయ ఒత్తిళ్లతో గత ప్రభుత్వం చేసిన నామమాత్రపు కేటాయింపులను సమీక్షించడంలో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.కోకాపేటలో ఎకరం భూమి ధర ప్రస్తుతం సుమారు 150 కోట్ల రూపాయలు. అంటే రెండున్నర ఎకరాల విలువ దాదాపు 400 కోట్ల రూపాయలు. ఈ భూమిని ప్రభుత్వం తిరిగి తీసుకుంటుందనే సంకేతాలు రాగానే, స్వరూపానంద చాకచక్యంగా 'హిందూత్వం' కార్డును ప్రయోగించారు. తొలుత అధికారులు సంప్రదించినప్పుడు కోకాపేట భూమిని వదులుకుని, శంషాబాద్ వద్ద రెండు ఎకరాలు తీసుకునేందుకు ఆయన అంగీకరించినట్లు వార్తలు వచ్చాయి. కానీ చివరి నిమిషంలో ఇతర రాజకీయ పక్షాలతో రచ్చ చేయించి, పీఠానికి ఇచ్చిన భూములను లాక్కుంటున్నారనే ప్రచారం మొదలుపెట్టారు. దీంతో డిఫెన్స్‌లో పడ్డ రేవంత్ ప్రభుత్వం.. పీఠానికి ఇచ్చిన భూములను వెనక్కి తీసుకునే ప్రసక్తే లేదని ప్రకటించింది. ఫలితంగా, ఎకరానికి కేవలం ఒక రూపాయి చొప్పున కేసీఆర్ కేటాయించిన ఆ విలువైన భూమిలోనే ఇప్పుడు ఈ స్వయం ప్రకటిత పీఠాధిపతి తన సామ్రాజ్యాన్ని కొనసాగించబోతున్నారు. ప్రభుత్వ నిర్ణయాల్లోని అస్థిరత స్వరూపానందకు వరంగా మారింది.

# తలనొప్పిగా మారిన రాజ్యసభ ఎలక్షన్స్

హైదరాబాద్, మార్చి 2,లక్ష్యం న్యూస్

తెలంగాణ కాంగ్రెస్‌లో రాజ్యసభ సీట్ల ఎంపికపై జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఆశావహులు పెద్దఎత్తున ఉండడంతో ఎవరిని అదృష్టం వరిస్తుందోనని గాంధీభవన్ లో ఉత్కంఠ నెలకొంది. ఖాళీ అవుతున్న 2 రాజ్యసభ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి తమకున్న బలంతో ఒక సీటు ఏకపక్షంగా దక్కనుంది. అయితే, రెండో సీటును దక్కించుకోవాలంటే అవసరమైన మ్యాజిక్ ఫిగర్ కోసం కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో అభ్యర్థుల ఎంపిక కేవలం సామాజిక సమీకరణాలకే పరిమితం కాకుండా, జాతీయ స్థాయిలో పార్టీకి అండగా నిలిచే నేతల వైపు మొగ్గు చూపుతున్నట్టు సమాచారం.ఒక రాజ్యసభ స్థానాన్ని గెలవడానికి కనీసం 40 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. కాంగ్రెస్ పార్టీకి సొంతంగా 66 మంది ఎమ్మెల్యేలు ఉండగా, ఒక సీపీఐ ఎమ్మెల్యే, ఏడుగురు ఎంఐఎం సభ్యుల మద్దతుతో ఈ సంఖ్య 74కు చేరుతుంది. మొదటి సీటును 40 ఓట్లతో గెలిచిన తర్వాత, కాంగ్రెస్ వద్ద మిగిలేది 34 ఓట్లు మాత్రమే. రెండో సీటు గెలవాలంటే మరో 6 ఓట్లు అదనంగా అవసరం. మరోవైపు.. విపక్షాలకు కూడా రెండో సీటును కైవసం చేసుకునేంత బలం లేదు. బీఆర్ఎస్ కు 36 మంది ఎమ్మెల్యేలు ఉండగా. అందులో దాదాపు 10 మంది కాంగ్రెస్ గూటికి చేరారు. బీజేపీకి 8 మంది మాత్రమే ఉన్నారు. దీంతో ఈ సీటును దక్కించుకోవడం బీఆర్ఎస్, బీజేపీకి వీలు కాదు. అందుకే తమతో కలిసొచ్చే పార్టీలతో కలిసి కాంగ్రెస్ రెండో స్థానాన్ని కూడా కైవసం చేసుకునే అవకాశం ఉంది.పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయగల, చట్టపరమైన అంశాలపై పట్టున్న నేతలను పంపాలని హైకమాండ్ భావిస్తోంది. ఈ క్రమంలో ఇద్దరి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. రేసులో అభిషేక్ మను సింఘ్వీ ఫస్ట్ ప్లేస్ లో ఉన్నారు. ఆయన స్థానమే ఇప్పుడు ఖాళీ అవుతుండగా, ఆయన్ను మరోసారి రాజ్యసభకు పంపించాలనే ఆలోచనలో హైకమాండ్ ఉన్నట్టు సమాచారం. పార్టీకి జాతీయ స్థాయిలో ట్రబుల్ షూటర్‌గా సింఘ్వీ ఉన్నారు. ఇక సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరు కూడా గట్?గా వినిపిస్తోంది. తెలంగాణ వ్యక్తి కావడం, ఇటీవల ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోవడం ఆయనకు కలిసొచ్చే అంశాలు.అధిష్ఠానం పారాచూట్ అభ్యర్థులను దింపాలని చూస్తుంటే, రాష్ట్ర నేతలు మాత్రం స్థానిక సమీకరణాలను తెరపైకి తెస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రం నుండి పార్టీని నమ్ముకున్న వీ.హనుమంతరావు వంటి సీనియర్లు, ఈసారి బీసీలకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన వేం నరేందర్ రెడ్డి పేరు గట్టిగా వినిపిస్తోంది. అలాగే సీనియర్ నేతలు జానారెడ్డి, కోదండరెడ్డి కూడా తమ సుదీర్ఘ రాజకీయ అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నారు.కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు 'స్థానికత వర్సెస్ జాతీయ అవసరాల' మధ్య నలిగిపోతోంది. ఒకవేళ ఇద్దరు అభ్యర్థులను బయటి నుంచి లేదా న్యాయ నిపుణులను ఎంపిక చేస్తే, కష్టకాలంలో పార్టీని కాపాడిన స్థానిక నేతల్లో అసంతృప్తి చెలరేగే ప్రమాదం ఉంది. మరోవైపు, రెండో సీటును గెలవాలంటే ఎమ్మెల్యేలందరినీ ఏకతాటిపైకి తెచ్చి క్రాస్ ఓటింగ్ జరగకుండా చూసుకోవడం రేవంత్ రెడ్డికి పెద్ద పరీక్ష కానుంది.వచ్చే రెండు రోజుల్లో సోనియా గాంధీ, ఖర్గే తుది నిర్ణయం తీసుకోనున్నారు

# కలకలం రేపుతున్న డీప్ ఫేక్ వీడియోలు

తిరుమల మార్చి 2,లక్ష్యం న్యూస్

సోషల్ మీడియా వేదికగా తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారంటూ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ బి.ఆర్. నాయుడు తీవ్రంగా స్పందించారు. కొందరు వ్యక్తులు నకిలీ డీప్‌ఫేక్ వీడియోలను సృష్టించి, తన వ్యక్తిగత ప్రతిష్టను భంగపరచడమే కాకుండా, పవిత్రమైన టీటీడీ సంస్థ గౌరవాన్ని దిగజార్చేందుకు కుట్ర పన్నారని బీఆర్ నాయుడు ఆరోపించారు. ఈ మేరకు అప్రతిష్ట పాలు చేసేలా సాగుతున్న ఈ ప్రచారాన్ని అరికట్టాలని కోరుతూ ఆయన సైబర్ క్రైమ్ పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేశారు.ఆధునిక ఎఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ తన రూపాన్ని అనుకరించేలా కృత్రిమ వీడియోలను తయారు చేశారని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు మండిపడ్డారు. ఈ వీడియోల్లోని కంటెంట్ అంతా పూర్తిగా అసత్యమని, కావాలనే వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని స్పష్టం చేశారు. టీటీడీ ప్రతిష్టను దెబ్బతీసేందుకు పక్కా పథకం ప్రకారం ఈ కుట్ర సాగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నకిలీ డీప్ ఫేక్ వీడియోలతో కొందరు సోషల్ మీడియాలో నాపై దుష్ప్రచారం చేస్తున్నారు.వ్యక్తిగతంగా నన్ను అప్రతిష్ట పాలు చేసేందుకు, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను దిగజార్చేందుకు కుట్రలు చేస్తున్నారు.ఎఐ సాంకేతికతను వాడుకుని నా రూపం అనుకరించే విధంగా వీడియోలు తయారు చేసి ప్రచారం?ఈ దుష్ప్రచారం వెనుక రాజకీయ దురుద్దేశాలు ఉన్నాయని బి.ఆర్. నాయుడు ఆరోపించారు. ప్రధానంగా వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు తనపై ఈ తప్పుడు ప్రచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని, దీనిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తన వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ, భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న టీటీడీ ప్రతిష్టను దెబ్బతీస్తున్న ఇటువంటి వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. సైబర్ క్రైమ్ విభాగం తన ఫిర్యాదుపై స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ నాయుడు కోరారు.డీప్ ఫేక్ కంటెంట్‌తో ప్రముఖుల జీవితాలతో ఆటాడుకునే ప్రయత్నం చేస్తున్నాయి అసాంఘిక శక్తులు. దారి తప్పిన వారి చేతుల్లోఉన్న రాజకీయ పార్టీలు ఇలాంటివి బరి తెగింపుతో చేస్తూనే ఉన్నాయి. ఇలాంటి వీడియోలు సోషల్ మీడియాలో వదిలేసి. .విపరీతంగా ప్రచారం చేస్తున్నారు. కానీ వాటికి బాధ్యత తీసుకోవడంలేదు. మాకు సంబంధం లేదని.. అవి సోషల్ మీడియాలో వచ్చాయి కాబట్టే తాము ప్రచారం చేస్తున్నామని చెబుతూంటారు. అంటే.. వారే క్రియేట్ చేసి.. వారే తమ హ్యాండిల్స్ లో ప్రచారం చేసి.. కానీ అవి సోషల్ మీడియాలో వచ్చినట్లే చెబుతూంటారు కానీ.. అవి నిజమైనవే అని చెప్పరు. అలా చెబితే అది ఫేక్ అని తేలితే వారిపైనే కేసులు పడతాయి కాబట్టి.వైసీపీ ప్రధాన వ్యూహం మొదటి నుంచి ఒకటే. ఎదుటి వారిపై బురద చల్లేయడం. వారు తుడుచుకుంటూంటే.. ఆనందించడం. ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు పంపడం. ఇప్పుడు లడ్డూ కల్తీ కేసులో టీటీడీని అన్ని విధాలుగా టార్గెట్ చేస్తున్నారు. ఇప్పుడు టీటీడీ చైర్మన్ ను టార్గెట్ చేశారు. ఆ వీడియో ఫేక్ కాకపోతే నిజం అయితే వైసీపీ దీన్ని అసలైనదేనని ప్రకటించి ముందు ఉండి పోరాడాలి. సోషల్ మీడియా వెనుక దాక్కోకూడదు. అది ఫేక్ అయితే వైసీపీనే బాధ్యత తీసుకుని కేసులను ఎదుర్కోవాలి.ఈ వీడియోతో మాకు సంబంధం లేదని.. సోషల్ మీడియాలో తిరుగుతోంది కాబట్టి తాము ప్రచారం చేస్తున్నామని .. రచ్చ చేస్తే మాత్రం వైసీపీ కుట్ర బుద్ధి బయటపడినట్లే. పోలీసులు ఈ డీప్ ఫేక్ వీడియో ఎక్కడ క్రియేట్ అయిందో తెలుసుకుని వారి విషయం తేల్చాలి. ఇలాంటివి నిర్లక్ష్యం చేస్తే.. రేపు మరొకరి మీద చేస్తారు. అలాంటి వీడియోలకు హద్దే లేకుండా పోతుంది. వ్యవస్థలో ఉన్న లోపాలను అడ్డం పెట్టుకుని ఇతరుల వ్యక్తిత్వంపై దాడులు చేసి.. నీతి లేని తమ నేతలతో సమానం చేయాలనుకుంటారు.ఒక వేళ ఆ వీడియో నిజం అయితే నైతిక కోణంలో టీటీడీ చైర్మన్ ను ప్రశ్నించడానికి సర్వ హక్కులు ఉంటాయి. అందులో అంత అభ్యంతరకరమైనది ఏమీ లేకపోయినా.. టీటీడీ చైర్మన్ గా ఉన్న త స్థానంలో ఉన్న వ్యక్తి నైతిక విలువలు పాటించాల్సి ఉంటుందని ప్రశ్నించవచ్చు.

# ప్రమాద తీవ్రతకు కారణమదేనా..భరోసా ఏదీ

కాకినాడ, మార్చి 2,లక్ష్యం న్యూస్

కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలోని బాణసంచా తయారీ కేంద్రంలో చోటుచేసుకున్న భారీ పేలుడు ఘటన యావత్ రాష్ట్రాన్ని,గ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘోర ప్రమాదంలో సుమారు 20 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. విస్ఫోటనం సంభవించిన వెంటనే మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడటమే కాకుండా, దాదాపు రెండు గంటల పాటు వరుసగా పేలుళ్లు సంభవించాయి. దీనివల్ల ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు కూడా ఘటనా స్థలానికి చేరుకోలేకపోయారు. చివరకు కొందరు స్థానికులు ధైర్యం చేసి అక్కడికి వెళ్లేసరికే చాలామంది అగ్నికీలలకు ఆహుతయ్యారు. చెల్లాచెదురుగా పడి ఉన్న శరీర భాగాలు అక్కడ నెలకొన్న భీతావహ పరిస్థితికి అద్దం పట్టాయి.ఈ ప్రమాద తీవ్రత పెరగడానికి ఆ ప్రాంత భౌగోళిక పరిస్థితులు కూడా ఒక కారణమని తెలుస్తోంది. బాణసంచా కేంద్రం వరి పొలాల మధ్య ఉండటం, వెళ్లేందుకు సరైన రహదారి లేకపోవడంతో ఫైరింజన్లు, అంబులెన్స్‌లు సకాలంలో చేరుకోలేకపోయాయి. బురదమయంగా ఉన్న పొలాల కారణంగా సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలిగింది. తీవ్రంగా గాయపడిన వారిని అతికష్టం మీద కాకినాడ జీజీహెచ్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్న వారిలో వేట్లపాలెంకు చెందిన కప్పా వెంకట లక్ష్మి, పెద్దాపురం వాసి మోర్తా శ్రీనుతో పాటు సామర్లకోటకు చెందిన కె. శ్రీను, చిటికెల లక్ష్మి ఉన్నారు. ఈ విపత్కర సమయంలో బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ప్రభుత్వం ప్రకటించింది.వేట్లపాలెం బాణసంచా కేంద్రంలో జరిగిన ఘోర ప్రమాదంపై కాకినాడ ఆర్డీవో మల్లిబాబు స్పందించారు. ఈ తయారీ కేంద్రానికి సంబంధించి అన్ని అనుమతులు ఉన్నాయని, ఈ ఏడాది మార్చి 31వ తేదీ వరకు లైసెన్స్ గడువు ఉందని వివరించారు. అయితే, ప్రమాదం జరిగిన వెంటనే ఘటనకు బాధ్యుడైన యజమాని అక్కడి నుండి పరారయ్యాడని, ప్రస్తుతం అతని కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని అధికారులు తెలిపారు. ప్రాథమిక విచారణ ప్రకారం, వరి పొలాల మధ్య ఆరు షెడ్లలో ఈ బాణసంచా తయారీ సాగుతున్నట్లు అధికారులు గుర్తించారు.ఈ పెను ప్రమాదం జరిగిన సమయంలో కొందరు కార్మికులు భోజనం నిమిత్తం షెడ్ల నుండి బయటకు వెళ్లడం వారి ప్రాణాలను కాపాడింది. లేనిపక్షంలో మరణాల సంఖ్య మరింత ఎక్కువగా ఉండేదని స్థానికులు చెబుతున్నారు. విస్ఫోటనం జరిగిన ధాటికి వేట్లపాలెం గ్రామంలోని పలు ఇళ్ల కిటికీల అద్దాలు పగిలిపోయాయి. ఈ ఘటన స్థానికులను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది.ప్రస్తుతం కాకినాడ జీజీహెచ్ లో ఆరుగురు బాధితులు మృత్యువుతో పోరాడుతున్నారు. వీరిలో వేట్లపాలెంకు చెందిన కప్పా వెంకట లక్ష్మి, పెద్దాపురం నివాసి మోర్తా శ్రీను, సామర్లకోటకు చెందిన కె. శ్రీను మరియు చిటికెల లక్ష్మి ఉన్నారు. మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.

రాజకీయ కోణం తగదు.. ప్రమాదం అనేది చెప్పి రాదు.. అలాగని నిర్లక్ష్యం చేయకూడదు. కానీ నిన్న వేట్లపాలెంలో జరిగిన ప్రమాదం దురదృష్టకరం. దానిని రాజకీయ కోణంలో ఎంత మాత్రం చూడకూడదు. అలా చూస్తే దాని కంటే మహా పాపం ఉండదు. ఘటన జరిగి దాదాపు 24 గంటలు అవుతోంది. ఇప్పటికే సీఎం చంద్రబాబు ఘటనా స్థలానికి వెళ్లారు. బాధితులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు నష్టపరిహారం అందించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించారు. అయితే ఏదైనా ఘటన జరిగినప్పుడు గంటల వ్యవధిలో పరామర్శిస్తేనే దానికి బాధ్యత అంటారు. అయితే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి తీరుబాటుగా రేపు బాధితుల పరామర్శకు వెళ్తున్నారు. అయితే ఆయన పరామర్శలపై అనేక రకాల విమర్శలు ఉన్నాయి. బాధితులతో ఆయన కేవలం ఐదు నిమిషాలు మాత్రమే గడుపుతారు. కానీ దానికోసం చేసే హంగామా మాత్రం గంటల తరబడి సాగుతుంది. రోడ్లను దిగ్బంధించడం, వేలాది మందితో బలప్రదర్శనకు దిగడం పరిపాటైన విద్యగా మారింది.ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు బాధితులను నిశ్శబ్దంగా వెళ్లి సాయం చేయవచ్చు. కానీ భారీ ఎలివేషన్స్ నడుమ సాయం చేస్తుంటారు. విషాద ఘటనల సమయంలో బాధితుల పరామర్శకు వెళ్ళినప్పుడు పూల వర్షాలు, నినాదాలు, రప్పా రప్పా ఫ్లెక్సీల మధ్య యాత్రలు సాగిస్తుంటారు జగన్ మోహన్ రెడ్డి. పరామర్శించే క్రమంలో రాజకీయం చేయడం మాత్రం ఎంత మాత్రం తగదు. ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డి పట్ల ఒక రకమైన విమర్శ ఉంది. నిన్ననే వేట్లపాలెం లో ఘటన జరిగింది. ఆ సమయంలో ఒక్క వైసీపీ నేత కూడా అటువైపు చూడలేదు. అయితే ఇప్పుడు అధినేతను తీసుకొని రేపు బయలుదేరుతున్నారు. ఘటన జరిగినప్పుడు అధికారులు నానా హైరానా పడుతుంటారు. దానికి మించి అన్నట్టు జగన్ పర్యటన సమయంలో ఉంటుంది. అయితే గతంలో జరిగిన ఘటనలను గుణపాఠాలుగా మార్చుకొని.. బాధితులకు ఆర్థిక సాయంతో పాటు భరోసా ఇచ్చే ప్రయత్నం చేయాలి. బలప్రదర్శనకు దిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఇష్టపడుతుందేమో కానీ.. సామాన్యులకు కాదన్న విషయాన్ని గుర్తించుకోవాలి.

# టీడీపీ కొత్త అధ్యక్షుడిగా కొల్లు..?




విజయవాడ, మార్చి 2,లక్ష్యం న్యూస్

రాష్ట్రంలో రకరకాల రాజకీయ ప్రచారాలు జరుగుతున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు సమీపిస్తోంది. దీంతో మంత్రివర్గంలో చేర్పు మార్పులు ఉంటాయని ప్రచారం నడుస్తోంది. అయితే ఎవరిని మంత్రి పదవుల నుంచి తీస్తారో? కొత్తగా ఎవరికి ఇస్తారో? అన్నది ఆసక్తికరంగా మారింది. అయితే టిడిపి రాష్ట్ర అధ్యక్ష పదవి మార్పు ఉంటుందన్న ప్రచారం మాత్రం నడుస్తోంది. ప్రస్తుత అధ్యక్షుడిగా ఉన్న పల్లా శ్రీనివాసును మంత్రివర్గంలోకి తీసుకుంటారని తెలుస్తోంది. అదే జరిగితే రాష్ట్ర అధ్యక్ష పదవి ఎవరికి ఇస్తారు అనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. అయితే ఆది నుంచి టిడిపి రాష్ట్ర అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. అందుకే బీసీ నేతకు తప్పకుండా ఆ పదవి కేటాయిస్తారని తెలుస్తోంది. ప్రముఖంగా ఓ మంత్రి పేరు వినిపిస్తోంది.2014లో రాష్ట్ర విభజన జరిగింది. దీంతో తెలుగుదేశం పార్టీని జాతీయ పార్టీగా ప్రకటించారు చంద్రబాబు. ఏపీతోపాటు తెలంగాణకు వేర్వేరుగా రాష్ట్ర అధ్యక్ష పదవులను కేటాయించారు. జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు కొనసాగుతుండగా రెండు రాష్ట్రాల్లో పార్టీలకు మాత్రం వేర్వేరు అధ్యక్షులను నియమిస్తూ వచ్చారు. 2014లో తొలిసారిగా కిమిడి కళా వెంకట్రావును నియమించారు. ఆయన బిసి కాగా తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందినవారు. అటు తరువాత కింజరాపు అచ్చెన్నాయుడుకు ఛాన్స్ దక్కింది. ఆయన సైతం బీసీ. వెలమ సామాజిక వర్గానికి చెందినవారు. అటు తరువాత 2024 ఎన్నికల అనంతరం పల్లా శ్రీనివాస్ కు ఆ పదవి ఇచ్చారు. ఆయన సైతం బిసి. యాదవ సామాజిక వర్గానికి చెందినవారు.టిడిపి రాష్ట్ర అధ్యక్ష పదవి అనేది బీసీ సామాజిక వర్గానికి ఇవ్వాలన్నది ఒక ఆనవాయితీగా పెట్టుకున్నారు. ఇప్పుడు పల్లా శ్రీనివాస్ ను మంత్రివర్గంలోకి తీసుకుంటే.. టిడిపి అధ్యక్ష పదవి మార్పు అనివార్యం. అయితే కొల్లు రవీంద్ర పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయనను మంత్రివర్గం నుంచి తప్పించి టిడిపి రాష్ట్ర పగ్గాలు అందిస్తారని తెలుస్తోంది. చంద్రబాబుతో పాటు లోకేష్ కు అత్యంత విధేయుడు రవీంద్ర. తొలిసారిగా మచిలీపట్నం నుంచి 2009లో పోటీ చేసి ఓడిపోయారు. 2014లో రెండోసారి పోటీ చేసి గెలిచారు. చంద్రబాబు క్యాబినెట్లో ఐదేళ్లపాటు మంత్రిగా కొనసాగారు. 2019లో ఓటమి ఎదురైంది. 2024 లో మాత్రం విజయం సాధించి రెండోసారి మంత్రి పదవి చేపట్టారు. అయితే ఇప్పుడు విస్తరణలో భాగంగా ఆయనను మంత్రివర్గం నుంచి తొలగించి టిడిపి రాష్ట్ర అధ్యక్ష పదవి బాధ్యతలు ఇస్తారని తెలుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# జగన్ పార్టీకి వరుస కష్టాలు

విజయనగరం, మార్చి 2, లక్ష్యం న్యూస్

వైసీపీ పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో నేనున్నాను అంటూ ముందుకు వచ్చారు రాజశేఖర్ రెడ్డి. అప్పటివరకు కాంగ్రెస్ పార్టీలో ఎంతోమంది నేతలు ఉన్నారు. అందులో రాజశేఖర్ రెడ్డి ఒకరు. పార్టీలో సైతం చాలా పదవులు చేపట్టారు. అయితే తెలుగుదేశం పార్టీ ప్రాబల్యం పెరుగుతున్న క్రమంలో.. ఎలాగైనా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలన్న కసి నాయకుల్లో ఉండేది. దానిని గుర్తించారు రాజశేఖర్ రెడ్డి. ఉమ్మడి రాష్ట్రంలో ప్రతి జిల్లా నుంచి చురుకైన నాయకులను గుర్తించారు. అలా పుట్టుకొచ్చిన వారే ఒక బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, కొణతాల రామకృష్ణ వంటి నేతలు. అయితే కార్యక్రమంలో ఎటువంటి నేతలంతా జగన్మోహన్ రెడ్డి కొడుకు కిందకు చేరారు. కానీ వారిని సరిగ్గా సద్వినియోగం చేసుకోలేకపోయారు జగన్మోహన్ రెడ్డి.ప్రస్తుతం ఉత్తరాంధ్రలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. పార్టీని నడిపే నాయకుడు కూడా లేరు. బొత్స సత్యనారాయణ లాంటి బీసీ నేత జగన్మోహన్ రెడ్డికి ఒక రక్షణ వలయంగా నిలిచారు. అయితే దానిని గుర్తించిన జగన్మోహన్ రెడ్డి విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఆయనకు అవకాశం ఇచ్చారు. మండలిలో వైసీపీ పక్ష నేతగా కూడా ఛాన్స్ కల్పించారు. తనకున్న పాత పరిచయాల ద్వారా ఉత్తరాంధ్రలో పార్టీని బలోపేతం చేసే పనిలో పడ్డారు బొత్స. అయితే ఈ క్రమంలో బొత్స అనారోగ్యానికి గురికావడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పెద్ద షాక్. ఆ స్థాయిలో ఇప్పుడు ఎవరు పనిచేస్తారు అనేది ఒక ప్రశ్న. రకరకాల పేర్లు తెరపైకి వచ్చినా.. బొత్స స్థాయిలో ప్రభావం చూపే నేతల మాత్రం ఎంత మాత్రం లేరని చెప్పవచ్చు.ప్రస్తుతం ఉత్తరాంధ్రలో పెద్దదిక్కుగా ఉన్నారు ధర్మాన ప్రసాదరావు . సుదీర్ఘకాలం ఆయన శ్రీకాకుళం జిల్లా నుంచి మంత్రిగా పనిచేశారు. మొన్నటి ఎన్నికల్లో ఓ సాధారణ సర్పంచ్ చేతిలో ఓడిపోయారు. అది కూడా దారుణంగా 52 వేల ఓట్ల తేడాతో. ఆయన గెలిచినప్పుడు మాత్రం చాలా తక్కువ మెజారిటీతో బయటపడుతున్నారు. పైగా మునుపటి మాదిరిగా ధర్మాన దూకుడుగా వ్యవహరించలేకపోతున్నారు. ఆయన కేవలం శ్రీకాకుళం జిల్లా నేత మాత్రమే. ఉత్తరాంధ్ర పై ప్రభావం చూపేటంత శక్తి, బలం లేదన్నది ఒక బహిరంగ రహస్యం. ఆయన తమ్ముడు కృష్ణ దాస్ పరిస్థితి కూడా అంతే. పోనీ తమ్మినేని సీతారాం ద్వారా ప్రయత్నాలు చేద్దాము అంటే ఆయన వాగ్దాటి వరకే పరిమితం. కేవలం శ్రీకాకుళం జిల్లా వరకే ఆయన పేరు ప్రముఖంగా వినిపిస్తూ ఉంటుంది. డాక్టర్ సీదిరి అప్పలరాజు, గుడివాడ అమర్నాథ్ వంటి నేతలు ఉన్న ఎంత మాత్రం ప్రభావం చూపలేరు. అయితే ఇప్పుడు బొత్స కు అనారోగ్యం కావడంతో ఏదో ఒక నాయకుడికి ఇప్పుడు బొట్టు పెట్టాల్సిందే. లేకుంటే మాత్రం ఉత్తరాంధ్రలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలపడే అవకాశాలు సన్నగిల్లుతాయి.

# ఏపీలో కొత్త రాజకీయ పార్టీ

**విజయవాడ, మార్చి 2, లక్ష్యం న్యూస్**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రెడ్డి సామాజిక వర్గం కొత్త రాజకీయ వేదిక కోసం ఆలోచిస్తున్నదా అనే ప్రశ్న తాజాగా చర్చకు వస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి తమకు ప్రత్యేక రాజకీయ పార్టీ అవసరమనే భావన కొంతమంది నేతల్లో బలపడుతున్నట్టు సమాచారం. ఈ దిశగా రాష్ట్రంలోని సీమ ప్రాంతం తో పాటు నెల్లూరు ప్రాంతానికి చెందిన నాయకులు చర్చలు జరుపుతున్నారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.2019 ఎన్నికల్లో వైఎస్ జగన్ నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రెడ్డి వర్గం పెద్దఎత్తున మద్దతు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే తరువాతి కాలంలో తమకు తగిన ప్రాధాన్యం దక్కలేదనే భావన ఆ వర్గంలో పెరిగిందని అంటున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో రెడ్లకు ఇవ్వాల్సిన అవకాశాలు ఇతర వర్గాలకు కేటాయించారనే అసంతృప్తి వ్యక్తమైంది. అలాగే పరిశ్రమలు, వ్యాపార రంగాల్లో ఉన్న ప్రముఖులను కూడా ప్రభుత్వం ప్రోత్సహించలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.2024 ఎన్నికల ఫలితాల తర్వాత పరిస్థితి మరింత మారిందని విశ్లేషకులు అంటున్నారు. పార్టీ ఓటమి అనంతరం రెడ్డి వర్గంతో ప్రత్యేక సమావేశాలు జరగకపోవడం, వారి సమస్యలపై చర్చలు లేకపోవడం అసంతృప్తికి దారితీసిందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తమకు సొంత రాజకీయ వేదిక ఉండాలనే ఆలోచన కొంతమంది నాయకుల్లో బలపడుతోంది.మరోవైపు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బాధ్యతలు చేపట్టిన వైఎస్ షర్మిల వైపు కూడా కొంత ఆశతో చూసినప్పటికీ, ఆమె రాజకీయ వ్యూహాలు భిన్నంగా ఉండటంతో పెద్దగా ఆకర్షణ కలగలేదని అంటున్నారు. తెలుగుదేశం పార్టీలో కూడా రెడ్డి వర్గానికి ప్రాధాన్యం ఉందని చెప్పినా, క్షేత్రస్థాయిలో ఆశించినంత స్థాయి లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. భారతీయ జనతా పార్టీ పై హిందుత్వ ముద్ర ఉండటంతో అందరూ ఆ దిశగా వెళ్లడం లేదని చెబుతున్నారు. జనసేన పార్టీ విషయంలో కూడా పెద్ద ఎత్తున మద్దతు కనిపించడం లేదని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.ఈ పరిణామాల మధ్య తెలంగాణ లో నివసిస్తున్న ఏపీకి చెందిన రెడ్డి నాయకులతో కూడా సంప్రదింపులు జరుగుతున్నట్టు సమాచారం. త్వరలో హైదరాబాద్ లో విస్తృత స్థాయి చర్చలు నిర్వహించే ఆలోచన ఉందని చెబుతున్నారు. ఒకవేళ కొత్త పార్టీ ఆవిర్భవిస్తే రాష్ట్ర రాజకీయ సమీకరణాలు మారే అవకాశముందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.అయితే ఈ అంశంపై అధికారిక ప్రకటన ఏదీ వెలువడలేదు.కాంగ్రెస్ పార్టీ అంటేనే రెడ్డి సామాజిక వర్గం. అంతలా ఉండేది ఆ పార్టీలో సామాజిక వర్గ ప్రభావం. అటువంటి కాంగ్రెస్ పార్టీ ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న తరుణంలో.. వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ బాధ్యతలు తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు సుదీర్ఘ పాదయాత్ర చేశారు. రాజశేఖర్ రెడ్డి నాయకత్వం కింద రెడ్డి సామాజిక వర్గమంతా పనిచేసింది. దీంతో 2004లో తొలిసారిగా అధికారంలోకి వచ్చింది. 2009లో సైతం రెండోసారి అధికారం చేపట్టింది కాంగ్రెస్ పార్టీ. దానికి ముమ్మాటికి కారణం రెడ్డి సామాజిక వర్గం మద్దతు. రాజశేఖర్ రెడ్డి మరణంతో రెడ్డి సామాజిక వర్గమంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గూటికి చేరింది. ఆ సామాజిక వర్గమంతా జగన్మోహన్ రెడ్డిని ఓన్ చేసుకున్నారు. కానీ ఆయన అనుకున్న స్థాయిలో రెడ్డి సామాజిక వర్గానికి ప్రాధాన్యం ఇవ్వలేదు. రెడ్డి సామాజిక వర్గం నియోజకవర్గాల్లో సైతం ఇతరులకు అవకాశాలు కల్పించారు జగన్మోహన్ రెడ్డి. తన ఐదేళ్ల పాలనలో రెడ్డి సామాజిక వర్గానికి ప్రత్యేకంగా ఒనగూరే ప్రయోజనాలు లేకుండా పోయాయి. దీంతో ఆ సామాజిక వర్గం మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సహాయ నిరాకరణ చేసింది.అయితే ఓటమి తర్వాత కూడా జగన్మోహన్ రెడ్డి వైఖరిలో మార్పు రావడం లేదు. రెడ్డి సామాజిక వర్గం విషయంలో ప్రత్యేక ఆలోచనలు చేయడం లేదు. ఈ పరిస్థితుల్లో తమకోసం ఒక ప్రత్యేక రాజకీయ పార్టీ ఏర్పాటు చేయాలన్న నిర్ణయానికి రెడ్డి సామాజిక వర్గం ప్రముఖులు వచ్చినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ వేదికగా ఇందుకు సంబంధించి సన్నాహక సమావేశాలు నిర్వహించేందుకు రెడ్డి సామాజిక వర్గం ప్రముఖులు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఒక ప్రత్యేక అజెండాతో ముందుకు సాగుతూ.. ఎన్నికల సమయానికి కలిసివచ్చే రాజకీయ పార్టీలతో ముందడుగు వేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించి రాజకీయ పార్టీ ఏర్పాటుకు మరికొద్ది నెలలో ఒక తుది రూపు వచ్చే అవకాశం ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో?కానీ రెడ్డి సామాజిక వర్గంలో జరుగుతున్న చర్చలు మాత్రం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఒకవేళ ఆ వర్గం ఏకమై కొత్త దిశగా అడుగులు వేస్తే, అది ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# కాణిపాక ఆలయానికి మహర్దశ



**కాకినాడ, మార్చి 2,లక్ష్యం న్యూస్**

ఏపీలో ప్రముఖ పుణ్యక్షేత్రం చిత్తూరు జిల్లా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయానికి మహర్దశ పట్టనుంది. స్వామి వారి ఆలయంలో ప్రస్తుతం ఉన్న గోశాలతో పాటు కొత్తగా మరో గోశాల ఏర్పాటు కానుంది. అందుకు 10 ఎకరాల భూమిని కొనుగోలు చేసి గోశాలను ఏర్పాటు చేయనున్నట్లు పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీ మోహన్ వెల్లడించారు. ఆలయ ఛైర్మన్ ఎం.మణి నాయుడుతో కలిసి పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో పాలకమండలి సమావేశం నిర్వహించారు .అందుకు సంబంధించిన వివరాలను మీడియాకు తెలియజేశారు.2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తయారు చేసిన రూ.141.65 కోట్ల ఆలయ బడ్జెట్ అంచనాలకు కమిటీ సభ్యులు ఆమోదం తెలిపారు. తవణంపల్లె మండలం కె.పట్నం వద్ద ఆలయానికి 18.60 ఎకరాల భూమిని కేటాయిస్తూ ఇటీవల ఏపీ ప్రభుత్వ కేబినేట్ తీసుకున్న నిర్ణయంపై సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. దాంతో పాటుగా ఆలయంలో భూగర్భ విద్యుత్తు వ్యవస్థను ఏర్పాటు చేయడానికి సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు వెల్లడించారు. కాంట్రాక్ట్ బేసిస్ కింద పని చేస్తున్న 109 మంది ఉద్యోగులను యథావిధిగా పాత పద్ధతిలో పని చేసేలా చర్యలు తీసుకోవాలని దేవాదాయశాఖ కమిషనర్‌కు ఆలయ కమిటీ తరపున లేఖ రాస్తామని వివరించారు.ఇక తిరుమలలోని అన్నమయ్య భవనంలో శనివారం (ఫిబ్రవరి 28) టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఒంటిమిట్టలో 108 అడుగుల జాంబవంతుడి విగ్రహం, డ్రై ఐలాండ్ నిర్మాణానికి రూ.20.17 కోట్లు మంజూరు చేస్తూ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. టీటీడీ ఆలయాల్లో పరిచారకులుగా పనిచేస్తున్న 51 మందికి అర్చకులుగా పదోన్నతి కల్పించే విషయమై ఏపీ ప్రభుత్వానికి నివేదించాలని డిసైడ్ అయ్యారు. దేశవ్యాప్తంగా ఉన్న టీటీడీ ఆలయాలు, ఆసుపత్రులు, సత్రాలు, కల్యాణ మండపాల భద్రతను పర్యవేక్షించేందుకు తిరుపతిలోని పరిపాలన భవనంలో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. అందుకు రూ.10.75 కోట్లు ఖర్చు చేయనున్నారు. అలిపిరి తనిఖీ కేంద్రంలో రూ.8 కోట్లతో నూతన ఎక్స్-రే బ్యాగేజ్ స్కానర్లు, డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు.

# వైఎస్ వివేక కేసులో కొత్త ట్విస్ట్

**కడప, మార్చి 2, లక్ష్యం న్యూస్**

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి దారుణ హత్య కేసులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ దర్యాప్తు మళ్లీ ఊపందుకుంది. దాదాపు రెండేళ్ల విరామం తర్వాత అధికారులు విచారణను ముమ్మరం చేశారు. ఈ క్రమంలో కడప జిల్లా పులివెందుల కేంద్రంగా కీలక వ్యక్తుల విచారణ ప్రక్రియను సీబీఐ బృందం తిరిగి ప్రారంభించింది.ఈ కేసులోప్రధాన నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి బంధువులపై సీబీఐ అధికారులు దృష్టి సారించారు. ఇందులో భాగంగా సునీల్ యాదవ్ సోదరుడు కిరణ్ కుమార్ యాదవ్, అలాగే భరత్ కుమార్ యాదవ్ సోదరుడు మహేంద్ర యాదవ్‌లకు విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసులు జారీ చేశారు. పులివెందుల పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న అధికారుల ఎదుట మహేంద్ర యాదవ్ ఇప్పటికే విచారణకు హాజరుకాగా.. కిరణ్ కుమార్ యాదవ్ విచారణకు రానున్నట్లు సమాచారం.ప్రస్తుత విచారణలో ( అత్యంత కీలకమైన అంశం కిరణ్ యాదవ్, అర్జున్ రెడ్డిల మధ్య జరిగిన ఫోన్ సంభాషణలే. సుప్రీంకోర్టు సూచనల మేరకు వీరిద్దరి కాల్ డేటాపై సీబీఐ లోతుగా దర్యాప్తు చేస్తోంది. వివేకానందరెడ్డి హత్య జరిగిన రోజు రాత్రి అనగా.. తెల్లవారుజామున సరిగ్గా 1:42 గంటల సమయంలో కిరణ్ యాదవ్ నుంచి అర్జున్ రెడ్డికి ఒక వాట్సాప్ కాల్ వెళ్లినట్లు దర్యాప్తులో వెలుగుచూసింది.హత్య జరిగిన సమయానికి అత్యంత చేరువలో, పైగా అర్ధరాత్రిపూట ఈ కాల్ వెళ్లడం దర్యాప్తు అధికారుల అనుమానాలకు బలం చేకూరుస్తోంది. ఆ సమయంలో వీరిద్దరి మధ్య అసలు ఏం చర్చ జరిగింది? వివేకా హత్యకు, ఈ కాల్‌కు ఉన్న లింక్ ఏంటి? అన్న కోణంలో అధికారులు కూపీ లాగుతున్నారు. కాగా, ఈ ఫోన్ కాల్ వ్యవహారంపైనే ఈ నెల 20వ తేదీన హైదరాబాద్‌లో సైతం వీరిద్దరినీ సీబీఐ అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించారు. తాజా పులివెందుల విచారణతో ఈ కేసు దర్యాప్తు ఏ మలుపు తిరుగుతుందోనన్న ఉత్కంఠ స్థానికంగా నెలకొంది

**Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO**